# మనజనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

సంపుటి : 6 సంచిక : 221 పేజీలు : 8 వెల : రూ.2/- శనివారం 05 సెప్టెంబర్ 2026 వైయస్ఆర్ కడప

Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## కాంట్రాక్ట్ ఉద్యోగులకు భారీ ఊరట

**● మంత్రి సత్యకుమార్ ఆదేశాలతో కీలక ఉత్తర్వులు జారీ ● రేడియోగ్రాఫర్లు, నర్సులు, పీహెచ్‌సీ సిబ్బంది సమస్యలకు పరిష్కారం ● ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ద్వారా ప్రోత్సాహకాలు**



**అమరావతి, మన జనప్రగతి సెప్టెంబర్ 04:** దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసు సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కాంట్రాక్ట్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) విజ్ఞప్తులపై వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. మంత్రి ఆదేశాల మేరకు వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి వీరపాండియన్, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ చక్రధర్‌బాబు సమీక్షలు నిర్వహించారు. అనంతరం సంబంధిత అధికారులు కాంట్రాక్టు ఉద్యోగులకు ఊరట నిచ్చేలా కీలక ఉత్తర్వులు జారీ చేశారు. **రేడియోగ్రాఫర్లకు ప్రత్యేక సెలవులు** రేడియేషన్ ముప్పును ఎదుర్కొంటున్న కాంట్రాక్ట్ రేడియోగ్రాఫర్లు, రేడియోగ్రాఫిక్ టెక్నీషియన్లకు ప్రభుత్వం ప్రత్యేక వెసులుబాటు కల్పించింది. బోధనాస్పత్రుల్లో ఎక్స్‌రే, రేడియాలజీ విభాగాల్లో విధులు నిర్వహించే అర్హులైన సిబ్బందికి ప్రతి 11

మిగతా2లో...

## విద్యార్థులను తీర్చిదిద్దడంలో టీచర్లదే కీలకపాత్ర

### - రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ,మన జనప్రగతి సెప్టెంబర్ 04:** విద్యార్థులకు సరైన మార్గనిర్దేశం చేస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆమె శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల మార్గనిర్దేశం, మెంటార్‌షిప్ ద్వారా విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి, వారి వ్యక్తిత్వ వికాసానికి బలమైన

మిగతా2లో...

## కేరళలో పర్యటించిన మంత్రి నారా లోకేశ్



**అమరావతి,మన జనప్రగతి సెప్టెంబర్ 04:** ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం కేరళలో పర్యటించారు. కొల్లం జిల్లాలోని ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రమైన మాతా అమృతానందమయి (అమ్మ) ఆశ్రమాన్ని

మిగతా2లో...

## పల్లె చెరువులకు కొత్త కళ

**● రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ. 50 కోట్లతో 105 చెరువుల ఆధునీకరణ ఇప్పటికే 26 చెరువులకు పునరుజ్జీవం ● భూగర్భ జలాల పెంపు.. సమగ్ర అభివృద్ధే ధ్యేయం**

**● వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ ఎయిర్ జిమ్‌లు, చిల్డ్రన్ పార్కులతో కొత్త రూపు ● సెప్టెంబర్ నెలాఖరుకల్లా పనులు పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం**




**మంగళగిరి,మన జనప్రగతి సెప్టెంబర్ 04:** సాగు నీటి వనరుల సంరక్షణ నుంచి పర్యావరణ పరిరక్షణ వరకు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నుంచి ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల వరకు సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధిపై లక్ష్యంగా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఉప ముఖ్యమంత్రి చొరవకు 'ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన' పథకం తోడవడంతో రాష్ట్రవ్యాప్తంగా మంచినీటి చెరువులు, సరస్సుల పునరుజ్జీవనానికి కొత్త ఊపు వచ్చింది. శ్రీ పవన్ కళ్యాణ్ గారి దార్శనికత, అభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతతో చెరువులకు కొత్త జీవం పోయడమే కాకుండా, వాటిని మరింత

మిగతా2లో...

## ఆధునిక డిజైన్లతో హస్తకళలకు శిక్షణ

### - రూ.1.35 కోట్లతో 770 మంది కళాకారులకు శిక్షణ: మంత్రి సవిత



2లో

## ఏపీలో మున్సిపల్ కార్పొరేషన్ల వార్డుల పునర్విభజన

### - పునర్విభజన షెడ్యూల్ విడుదల

**అమరావతి, మన జనప్రగతి సెప్టెంబర్ 04:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లలో వార్డుల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియకు పురపాలక శాఖ డైరెక్టర్ షెడ్యూల్ విడుదల చేశారు. దీనికి సంబంధించి తక్షణమే ప్రతిపాదనలు పంపాలని అన్ని ప్రధాన కార్పొరేషన్లకు ఆదేశాలు జారీ చేశారు. 2011 జనాభా

మిగతా2లో...

## జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం

### జియోసింక్రోనస్ కక్ష్యలోకి దేశ మొట్టమొదటి ఇమేజింగ్ శాటిలైట్



**న్యూఢిల్లీ,మన జనప్రగతి సెప్టెంబర్ 04:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ-ఇస్రో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ఇస్రో ప్రయోగించిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. దేశంలోనే తొలిసారి జియో-ఆర్బిట్ కోసం ఉద్దేశించిన అత్యాధునిక ఎర్త్ అబ్జర్వేషన్ ఉపగ్రహం జూరా-05ను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. వ్యవసాయం, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో రియల్ టైమ్ ఇమేజరీ అందించడంలో ఈ ఉపగ్రహం ఎంతో కీలకం కానుంది. రెండో లాంచ్ ప్యాడ్ నుంచి వేకువ జామున 2గంటల 55నిమిషాలకు జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ అత్యాధునిక భూ పరిశీలన ఉపగ్రహం జూరా-05ను నింగిలోకి మోసుకెళ్లింది. సబ్-జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది. సుమారు 8నెలల విరామం తర్వాత ఇస్రో ఈ మిషన్‌ను చేపట్టింది. జీఎస్ఎల్‌వీ సిరీస్‌లో ఇది 19వ రాకెట్ ప్రయోగం. 2,268 కిలోల

మిగతా2లో...

## ఢిల్లీలో కుండపోత వర్షం

**● జలమయమైన విమానాశ్రయం ● విమాన సేవలకు తీవ్ర అంతరాయం**



2లో

## ఆలయాలలో ప్రసిద్ధిగాంచిన గండి క్షేత్రం

**● గండి శ్రీ వీరాంజనేయస్వామి ఆలయం ● శ్రీరాముడి పాదస్పర్శతో పావనమైన పుణ్యక్షేత్రం ● థామస్ మన్రోకు కనిపించిన బంగారు తోరణం ● నేటికీ ఆసక్తికరమైన చారిత్రక గాథ**



8లో

# కాంట్రాక్ట్ ఉద్యోగులకు భారీ ఊరట

(మొదటి పేజీ తరువాయి)

నెలల విధి పూర్తయిన తర్వాత 30 రోజుల తప్పనిసరి ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని ఆదేశించింది. ఈ సెలవును సాధారణ లీవ్ ఖాతా నుంచి మినహాయించరాదని స్పష్టం చేసింది. సిబ్బంది సర్దుబాటుపై పీహెచ్‌సీల్లో సిబ్బంది కొరత, విధుల సర్దుబాటుపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. స్థానిక అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని ఆదేశించింది. పగటి సమయంలో ఎంఎన్‌ఓలు, ఎఫ్ఎన్‌ఓల సేవలను, రాత్రి సమయంలో అవసరానికి అనుగుణంగా ఎస్‌ఏడబ్ల్యూల సేవలను వినియోగించాలని సూచించింది. ముఖ్యంగా రాత్రి విధులు నిర్వహించే సిబ్బందికి సహాయకంగా వీరి సేవలను ఉపయోగించుకోవాలని పేర్కొంది. నర్సులపై పని భారం తగ్గిస్తూ నర్సులపై ఉన్న 12 గంటల నిరంతర విధి భారం తగ్గించేలా కూడా చర్యలు తీసుకున్నారు. పీహెచ్‌సీలో ముగ్గురు నర్సులు పనిచేస్తున్న సందర్భంలో ఒకరు సెలవులో ఉన్నా, మిగిలిన సిబ్బందితో రొటేషన్ పద్ధతిలో విధులు సర్దుబాటు చేయాలని ఆదేశించారు. పగటి సమయంలో ఒక నర్సుపై 12 గంటల నిరంతర విధి భారం పడకుండా చూడాలని స్పష్టం చేశారు. స్థానికంగా అందుబాటులో ఉన్న ంఔఓ సేవలను సమర్థంగా వినియోగించుకుని విధులు సర్దుబాటు చేయాలని సూచించారు. **పీహెచ్‌సీ ల్లో విద్యార్థులకు శిక్షణ** డీఎంఎల్‌టీ, బీఎస్సీ (ఎంఎల్‌టీ) విద్యార్థులకు కూడా పీహెచ్‌సీల్లో క్లినికల్ శిక్షణకు అవకాశం కల్పించారు. 6 లేదా 12 నెలల క్లినికల్ శిక్షణలో భాగంగా నెలరోజుల పాటు పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీల్లో శిక్షణ పొందేలా మార్గదర్శకాలు జారీ చేశారు. విద్యార్థులకు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారులు శిక్షణ కేంద్రాలను కేటాయించనున్నారు. **ఎన్టీఆర్‌వీఎస్‌టీ కింద ప్రోత్సాహకాలు** శస్త్రచికిత్సలు, ప్రొసీజర్లకు ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా అందే ప్రోత్సాహకాల్లో డాక్టర్లతో పాటు వాటిలో పాల్గొనే కాంట్రాక్ట్ పారామెడికల్ సిబ్బందికీ వారి క్యాడర్‌కు అనుగుణంగా నిర్ణయించిన వాటా ఇవ్వాలని ఆదేశించారు. స్టాఫ్ నర్సులు, ౹ూ టెక్నీషియన్లు, అనస్థీషియా టెక్నీషియన్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, ఇతర సంబంధిత సిబ్బందిని కూడా అర్హత మేరకు చేర్చాలని స్పష్టం చేశారు. ప్రతి నెల శస్త్రచికిత్సలు, పాల్గొన్న సిబ్బంది, వారికి అందే ప్రోత్సాహక మొత్తాల వివరాలను నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ చక్రధర్‌బాబు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# పల్లె చెరువులకు కొత్త కళ

(మొదటి పేజీ తరువాయి)

సమర్థవంతమైన సాగునీటి వనరులుగా తీర్చిదిద్దే దిశగా విస్తృత స్థాయిలో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. చెరువుల ఆధునీకరణ ద్వారా భూగర్భ జలాలను పెంపొందించడం, పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడటం, సాగునీటి సామర్థ్యాన్ని బలోపేతం చేయడంతోపాటు గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన, ఆహ్లాదకరమైన జీవన వాతావరణాన్ని అందించాలన్న సమగ్ర లక్ష్యంతో ఈ అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయి. **105 చెరువులు... రూ. 50 కోట్ల అంచనా వ్యయంతో పనులు** రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కోసం మొత్తం అనుగుణంగా పనులను చేపడుతున్నారు. ఈ కార్యక్రమం పూర్తయితే చెరువుల నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతోపాటు సాగు నీటి వనరులు మరింత బలోపేతం కానున్నాయి. అలాగే భూగర్భ జలాల వృద్ధికి తోడ్పడనున్నాయి.చెరువులకు కొత్త రూపు.. ప్రజలకు కొత్త సౌకర్యాలుచెరువుల ఆధునీకరణ ప్రక్రియలో భాగంగా చెరువు గట్ల బలోపేతం, వాకింగ్ ట్రాక్‌ల ఏర్పాటు, ప్రవేశ ద్వారాల నిర్మాణం, సోలార్ లైట్ల ఏర్పాటు, సిట్టింగ్ బెంచ్‌ల ఏర్పాటు వంటి పనులు చేపడుతున్నారు. పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా పార్కుల ఏర్పాటు చేయడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఓపెన్ ఎయిర్ జిమ్ పరికరాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పాటు చెరువుల సుందరీకరణ పనులకు ప్రాధాన్యం ఇస్తూ, వాటిని ప్రజల విశ్రాంతి, ఆరోగ్యం, వినోదానికి అనువైన కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే చిత్తూరు జిల్లా, కుప్పం నియోజకవర్గం పరిధిలోని వెదుళ్ల చెరువు, కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలోని పండూరు చెరువు, గుంటూరు జిల్లా వెంగళాయపాలెం చెరువు, అనంతపురం జిల్లాలో గుడిశెలపల్లి చెరువు, నెల్లూరు జిల్లాలోని వింజమూరు, శ్రీ సత్యసాయి జిల్లా పాలసముద్రం తదితర చెరువులు పూర్తి స్థాయి అభివృద్ధి పనులు పూర్తి చేసుకుని ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి.. కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాల ద్వారా రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి, రాష్ట్రంలో అమలుకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలియజేశారు.

# జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

బరువు ఉన్న -05 ఉపగ్రహం సరిహద్దు ప్రాంతాలను వేగంగా, స్పష్టంగా కెమెరాలతో పరిశీలించనుంది. తుపానులు వరదలు, భూకంపాలను నిమిషాల వ్యవధిలోనే గుర్తించనుంది. ప్రకృతి విపత్తులపై ముందస్తు హెచ్చరికలను జారీ చేయనుంది. పంటల ఆరోగ్యం, భూ వినియోగంలో మార్పులను పరిశీలించనుంది. దేశ రక్షణరంగంలో ఈ ఉపగ్రహం కీలకం కానుంది. సరిహద్దుల సమాచారాన్ని రియల్ టైమ్‌లో సేకరించనుంది. వరుసగా ఎదురైన వైఫల్యాల తర్వాత ఇస్రో సాధించిన ఈ విజయం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటివరకు చేపట్టిన 18 ప్రయోగాల్లో ఈ రాకెట్ 6సార్లు పూర్తిస్థాయి విజయాన్ని నమోదుచేయలేకపోయింది. 2021లో మిషన్ ప్రయోగం 307సెకన్ల తర్వాత క్రయోజెనిక్ అప్పర్ స్టేజ్‌లో తలెత్తిన సాంకేతిక లోపంతో విఫలమైంది. దానికి ప్రత్యామ్నాయంగా ఈ మిషన్‌ను విజయవంతంగా చేపట్టారు. అంతకుముందు ఈ ఏడాది జనవరి 12న 16ఉపగ్రహాలతో ప్రయోగించిన రాకెట్ కీలకమైన మూడోదశలో తలెత్తిన లోపం కారణంగా నిర్దేశిత కక్ష్యలోకి చేరలేకపోయింది. 2025 మే నెలలో చేసిన ౹ూూం-జ 61 ప్రయోగం కూడా మోటార్ కేస్‌లో ప్రెజర్ సమస్యల వల్ల సక్సెస్ కాలేదు. ఈ నేపథ్యంలో ఇస్రో సుదీర్ఘ విరామం తర్వాత జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం చేసింది. మరోవైపు ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా తొలి మానవరహిత మిషన్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రయోగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎ.నారాయణన్ వెల్లడించారు. దీనికోసం వివిధ పరిశ్రమలు, ఇతర సంస్థలతో కలిసి ఇస్రో బృందం అత్యంత ప్రణాళికాబద్ధంగా, ముమ్మరంగా పనిచేస్తోందని తెలిపారు. ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టాక ఇస్రో ఛైర్మన్ శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈఓఎస్-05 ప్రయోగం ద్వారా ఇస్రో తొలి విజయాన్ని నమోదు చేసిందని పేర్కొన్న ఆయన, కష్టానికి దక్కే ప్రతిఫలం మరింత కష్టపడటమేనని ఉద్ఘాటించారు. దేశ బహుళ అవసరాల నిమిత్తం భూమిని నిశితంగా పరిశీలించేందుకు 36,000 కి.మీ.లు జియో సింక్రనస్ ప్లాట్‌ఫారమ్‌లో ఉంచుతున్న మొట్టమొదటి ఉపగ్రహం ఇదే కావడం విశేషమని అన్నారు. జీఎస్ ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ద్వారా ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించడంపై కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ 'ఎక్స్' వేదికగా ఇస్రో బృందానికి అభినందనలు తెలిపారు. 'అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన మరో అతిపెద్ద పేలోడ్ ఇది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో భారతదేశ అంతరిక్ష సామర్థ్యాలు సరికొత్త శిఖరాలకు చేరుకుంటున్నాయి. ప్రపంచ అంతరిక్ష శక్తిగా మన దేశం బలపడుతోంది' అని ఎక్స్‌లో రాసుకొచ్చారు.

# కొండా సురేఖను తొలగించారు

## - పొంగులేటి సంగతి ఏమిటి?:

### - బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు

**హైదరాబాద్,మన జనప్రగతి సెప్టెంబర్ 04:**తనను వ్యక్తిగతంగా విమర్శించారనే కారణంతోనే కొండా సురేఖను సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేశారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. సురేఖపై చర్యలు తీసుకున్న రేవంత్... 22ఏ నిషేధిత భూముల పేరిట రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలను, రైతులను పట్టి పీడిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డికి, పొంగులేటికి మధ్య ఉన్న రహస్య ఒప్పందం ఏమిటో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. పేదల పట్టా భూములను ఆదరాబాదరాగా నిషేధిత జాబితాలో చేర్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన పొంగులేటిని అసెంబ్లీకి రాకుండా నిషేధించాలని డిమాండ్ చేశారు. సూర్యుడి చుట్టూ భూమి తిరిగితే... కాంగ్రెస్ పాలనలో భూముల చుట్టూనే రేవంత్ రెడ్డి తిరుగుతున్నారని హరీశ్ రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఏ పరిధిలోనే ఉందని, తన ఇల్లు జాబితాలో పడగానే రాత్రికి రాత్రే ఆంక్షలు తొలగించుకున్న రేవంత్ రెడ్డి... పేద ప్రజల భూములకు వచ్చేసరికి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఒక్క కాగజ్‌నగర్‌లోనే ఏకంగా 42,867 ఎకరాల రైతుల పట్టా భూములను 22ఏ జాబితాలో బందీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిషేధిత జాబితా లోని పేదల భూములను విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులతో కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. భూ సమ స్యలపై ప్రశ్నిస్తున్న రైతులను కబ్జాదారులు అని సంబోధిస్తూ అవ మానించిన రేవంత్ రెడ్డి తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. భూములు 22ఏ జాబితాలోకి వెళ్లడంతో బ్యాం కు లు రుణాలు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నాయని మండిపడ్డారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా లేక కబ్జాల రాజ్యమా అని నిలదీశారు.

# ఆంధ్రా పేపర్ మిల్స్‌పై ఇక ఉపేక్షించం

## ● మిల్స్ యాజమాన్యంపై ఏపీ ఉప ముఖ్యమంత్రి ఆగ్రహం



**అమరావతి,మన జనప్రగతి సెప్టెంబర్ 04:** ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యంపై ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజమండ్రి వద్ద గోదావరి నది కాలుష్యం కావడానికి ఆంధ్రా పేపర్ మిల్సే ప్రధాన కారణమని ఆయన ఆరోపించారు. నదిలోకి కాలుష్యాన్ని విడిచిపెడుతూ పన్నులు మాత్రం ఎగ్గొడుతున్నారంటూ మండిపడ్డారు. 'ఆంధ్రా పేపర్ మిల్స్.. పన్నులు చెల్లించి పుష్కరకాలం దాటింది. పన్నులు చెల్లించమంటే కోర్టులకెళ్లి కాలయాపన చేస్తున్నారు. పన్నులు చెల్లించేందుకు ఇంతటి బాధ్యతారాహిత్యం ఎందుకు? తప్పు సరిదిద్దుకునే అవకాశం ఇచ్చినా స్పందించడం లేదు. నోటీసు పంపి 3 నెలల సమయం ఇచ్చినా కనీస స్పందన లేదు. ఆంధ్రా పేపర్ మిల్స్‌పై ఇక ఉపేక్షించం.. కఠిన చర్యలు తీసుకుంటాం' అని పవన్ పేర్కొన్నారు. కాగా, రాష్ట్ర పర్యావరణ శాఖామంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత గోదావరి నది జలాల కాలుష్యంపై ప్రత్యేక దృష్టి సారించిన విషయం తెల్సిందే. దీంతో ఆయన గోదావరి నది ఒడ్డున ఉన్న పరిశ్రమల నుంచి విడుదలయ్యే వ్యర్థజలాలను స్వయంగా పరిశీలించి, ఈ వ్యవర్థాలో గోదావరి జల్లాల్లో విడుదలకాకుండా తగిన చర్యలు తీసుకునేలా ఆయా కంపెనీల యాజమాన్యానికి సమయం ఇచ్చారు. అయినప్పటికీ ఆంధ్రా పేపర్ మిల్స్ వంటి పలు యాజమాన్యాలు ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించి కోర్టులను ఆశ్రయించి కాలయాపన చేస్తున్నాయి.

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో టీచర్లదే కీలకపాత్ర

(మొదటి పేజీ తరువాయి)

పునాది వేయవచ్చని రాష్ట్రపతి పేర్కొన్నారు. అంకితభావంతో, శ్రద్ధతో పనిచేసే ఉపాధ్యాయుడు ప్రతి విద్యార్థిలోని ప్రత్యేక సామర్థ్యాన్ని గుర్తించి, వారిలో స్ఫూర్తిని నింపడంతో పాటు అత్యుత్తమ ప్రతిభను కనబరిచేలా ప్రోత్సహించగలరని ఆమె అన్నారు.ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు తమ జ్ఞానాన్ని నవీకరించుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించాలని, వినూత్న బోధనా పద్ధతులను అనుసరించాలని ముర్ము సూచించారు. విద్యార్థుల్లో స్వతంత్ర ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు ప్రశ్నించే, విషయాలను లోతుగా తెలుసుకోవాలనే ఆసక్తిని ప్రోత్సహించడం ఎంతో ముఖ్యమని ఆమె చెప్పారు. భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఏటా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు.

# కేరళలో పర్యటించిన మంత్రి నారా లోకేశ్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మను దర్శించుకుని ఆమె ఆశీస్సులు అందుకున్నారు. ఇది పూర్తిగా లోకేశ్ వ్యక్తిగత పర్యటన అని, అధికారిక కార్యక్రమం కాదని తెలుస్తోంది. అమృతపురిగా ప్రసిద్ధి చెందిన ఈ ఆశ్రమంలో లోకేశ్ దాదాపు మూడు గంటల పాటు గడిపారు. ఆశ్రమ ప్రాంగణంలో ఉన్న కాళీమాత ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మను కలుసుకుని ఆశీర్వాదం పొందారు. ఆశ్రమంలోని గజరాజులకు పండ్లు అందించారు. ఈ పర్యటన తనకు ఎంతో ఆధ్యాత్మిక సంతృప్తినిచ్చిందని లోకేశ్ పేర్కొన్నారు. తన పర్యటనకు సంబంధించిన వివరాలను ఆయన తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఈ ఆధ్యాత్మిక పర్యటనలో భాగంగా లోకేశ్ అక్కడి విద్యాసంస్థలను కూడా పరిశీలించారు. ఆశ్రమం ఆధ్వర్యంలో నడుస్తున్న అమృత విశ్వ విద్యాపీఠంతో పాటు, అమృత ఆయుర్వేద కళాశాలను ఆయన సందర్శించారు. అక్కడి విద్యాబోధన, మౌలిక సదుపాయాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఏపీ విద్యాశాఖ మంత్రిగా ఆయన విద్యాపీఠాన్ని సందర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఆధునిక డిజైన్లతో హస్తకళలకు శిక్షణ

**అమరావతి, మన జనప్రగతి, సెప్టెంబర్04:** మారుతున్న అభిరుచులకు అనుగుణంగా సంప్రదాయ హస్తకళల్లో ఆధునిక డిజైన్లను ప్రవేశపెట్టి, కళాకారుల ఆదాయం, ఉపాధిని పెంచే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నాయని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 770 మంది హస్తకళాకారులకు క్లస్టర్ల వారీగా నెల, రెండు నెలల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రూ.1.35 కోట్లు మంజూరు చేసిందని, తొలి విడతగా రూ.1.01 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు.గురు-శిష్య హస్త శిల్ప్ ప్రశిక్షణ్, డిజైన్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్స్ ద్వారా చెక్క శిల్పం, కలంకారి, దుర్గి రాతి శిల్పం, తాటి ఆకుల కళ, టెర్రకోట, వెదురు, బొబ్బిలి వీణ, సవర గిరిజన చిత్రకళ తదితర సంప్రదాయ కళల్లో ఆధునిక డిజైన్లపై శిక్షణ అందించనున్నట్లు మంత్రి తెలిపారు.అనంతపురం, పల్నాడు, అనకాపల్లి క్లస్టర్లకు చెందిన 200 మంది కళాకారులకు శిక్షణతో పాటు మెరుగైన పనిముట్ల కిట్లు అందించనున్నట్లు చెప్పారు. సంప్రదాయ కళలను కాపాడుతూ ఆధునిక డిజైన్లు, నాణ్యమైన పనిముట్లు అందించడం ద్వారా కళాకారుల ఆదాయం పెంచడంతో పాటు ఆంధ్రప్రదేశ్ హస్తకళలకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత పేర్కొన్నారు.

# ఏపీలో మున్సిపల్ కార్పొరేషన్ల వార్డుల పునర్విభజన

(మొదటి పేజీ తరువాయి)

లెక్కలను ప్రాతిపదికగా తీసుకుని ఈ వార్డుల పునర్విభజనను చేపట్టనున్నారని సమాచారం. ఈ ప్రతిపాదనలపై నేటి నుంచి 7 రోజుల పాటు (ఈ నెల 11వ తేదీ వరకు) ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు స్వీకరించనున్నట్లు పురపాలక శాఖ తెలిపింది. ఆ తర్వాత పురపాలక డైరెక్టర్ పరిశీలించి ఆమోదం తెలిపిన అనంతరం సెప్టెంబర్ 13న డీలిమిటేషన్ వార్డుల తుది ప్రకటన వెలువడనుంది. మరుసటి రోజు, అంటే ఈ నెల 14న ఆంధ్రప్రదేశ్ అధికారిక గెజిట్‌లో వార్డుల పునర్విభజన ప్రకటనను ప్రచురిస్తారు. ఈ ఆదేశాలు జీవీఎంసీ (విశాఖపట్నం), విజయ వాడ, మచిలీపట్నం, కర్నూలు, గుంటూరు, నెల్లూరు, ఒంగోలు, తిరుపతి, కడప, ఏలూరు, అనంత పురం,చిత్తూరువంటి రాష్ట్రంలోని ప్రముఖ కార్పొరేషన్లన్నింటికీ వర్తిస్తాయని అధికారులు వెల్లడించారు.

# ఢిల్లీలో కుండపోత వర్షం

**న్యూఢిల్లీ, మన జనప్రగతి, సెప్టెంబర్04:** దేశ రాజధాని ఢిల్లీని శుక్రవారం భారీ వర్షం ముంచెత్తింది. ఈ కుండపోత వర్షం కారణంగా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం జలమయమైంది. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వందలాది విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా, పలు విమానాలను ఇతర నగరాలకు దారి మళ్లించారు. వివరాల్లోకి వెళితే, శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఢిల్లీలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలోని పలు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. ఈ ప్రభావంతో మధ్యాహ్నం 3:30 నుంచి 4:30 గంటల మధ్యలో దాదాపు తొమ్మిది విమానాలను దారి మళ్లించారు. వీటిలో నాలుగు విమానాలను జైపూర్‌కు, మరో నాలుగు లక్నోకు, ఒకటి అహ్మదాబాద్‌కు మళ్లించినట్లు అధికారులు తెలిపారు. ఫ్లైట్‌రాడార్24 డేటా ప్రకారం, 400కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే ఈ విమానాశ్రయంలో రోజుకు 1,300కు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రతికూల వాతావరణం కారణంగా ఢిల్లీ విమాన సర్వీసులపై ప్రభావం పడిందని ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలు వేర్వేరుగా ప్రకటించాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందు తమ ఫ్లైట్ స్టేటస్‌ను తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని సూచించాయి. రోడ్లపై నెమ్మదిగా ప్రయాణం సాగుతున్నందున, ప్రయాణానికి అదనపు సమయం కేటాయించుకోవాలని ఇండిగో కోరింది. ఎయిర్‌పోర్ట్‌లో కార్యకలాపాలపై ప్రభావం పడిందని, తాజా సమాచారం కోసం ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థలను సంప్రదించాలని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ యాజమాన్యం విజ్ఞప్తి (జీఎంఆర్) చేసింది. నీటిని తొలగించడానికి తమ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపింది. మరోవైపు, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఢిల్లీకి 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. సాయంత్రం వరకు ఉరుములు, మెరుపులతో కూడిన తీవ్ర వర్షపాతం నమోదవుతుందని హెచ్చరించింది. ఈ ఆకస్మిక పరిణామంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# 6న ఎర్రవల్లిలో బీఆర్ఎస్ పార్టీ శాసన సభా పక్ష భేటీ

## ● పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సమావేశం


**హైదరాబాద్, మన జనప్రగతి సెప్టెంబర్ 04:**

సెప్టెంబర్ 07 వ తేదీ నుంచి రాష్ట్ర శాసన సభ సమావేశాలు ప్రారంభం కానున్ననేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ శాసన సభా పక్ష సమావేశం నిర్వహించాలని పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 06 న ఎర్రవల్లి నివాసంలో మధ్యాహ్నం 1 గంటకు లంచ్ అనంతరం 2 గంటలకు పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులతో కూడిన సంయుక్త సమావేశం జరగనున్నది. ఈ సమావేశానికి హాజరుకావాలని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూచించారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే అంశాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశా నిర్దేశం చేయనున్నారు.

# భగవద్గీత సారాంశం ఆచరణీయం

**• హిందువుల పవిత్ర పండగ కృష్ణాష్టమి.**

**ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ**





**కర్నూల్ బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 04:–** సమాజానికి శ్రీ కృష్ణ భగవానుడు సూచించిన మార్గం, భగవద్గీత సారాంశం ఆచరణీయం అని ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆయన జన్మాష్టమి యొక్క ఆవశ్యకతను పంచుకున్నారు. హిందువులకు పవిత్రమైన పండగ కృష్ణాష్టమిని ఆని, భగవంతుని పుట్టినరోజు సందర్భంగా మనదేశంలో ప్రతి ఒక్కరు జరుపుకుంటారని కృష్ణుని పుట్టుకతో ఈ భూమిపై ఎన్నో విశేషాలు అద్భుతాలు ఆవిష్కృతమయ్యాయి అన్నారు. శ్రీకృష్ణ పర మాత్మ ఆయన లీలలతో ధర్మాన్ని నిలబెట్టుతూ అధర్మాన్ని ఈ భూమిపైన లేకుండా చేశాడన్నారు. ప్రపంచంలోనే ఒక పుణ్యభూమిగా అవతరించిన మన భారత దేశంలో ఎన్నో భిన్న సంస్కృతులు, మతాలు ఏర్పడ్డాయన్నారు. పురాతన కాలంలో ఎన్నో మతాలు ఏర్పడినప్పటికీ ఋషులు తమ తపోవశక్తితో నోటి ద్వారా ఉపనిషత్తులు వేదాలు వల్లించారని, వీటిలోని సారాంశాన్ని ఆ శ్రీకృష్ణ పరమాత్ముడు భగవద్గీత రూపంలో అర్జునుడికి హితోపదేశం చేశాడని తెలిపారు. అందుకే భగవద్గీత ప్రతి హిందువు కి ఒక పవిత్ర గ్రంథం గా నిలిచి మానవాళికి ఒక దిశ నిర్దేశాన్ని రూపొందిస్తుందన్నారు. అందుకే ప్రతి ఒక్క హిందువు తన ధర్మాన్ని ఆచరిస్తూ ప్రపంచానికి భారతదేశం యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పాలని ఆయన హితువు పలికారు. ధర్మాన్ని ఆచరించడంలో శ్రీకృష్ణ పరమాత్ముని అద్భుత లీలలు ఎన్నో ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా జిల్లాలో చాలామంది తమ చిన్నారులను కృష్ణ, గోపికలుగా అలంకరించి తమ ముచ్చట తీర్చుకున్నారు.

# ఉపాధ్యాయ వృత్తిని మించిన గొప్ప వృత్తి లేదు

**• 65 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానం**




**అనంతపురము మన జనప్రగతి సెప్టెంబర్ 04:–**సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ప్రపంచంలో ఉపాధ్యాయ వృత్తిని మించిన గొప్ప వృత్తి మరొకటి లేదని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా జి.లక్ష్మీనారాయణ అన్నారు.ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ, మేరా యువ భారత్, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఆర్ట్స్ కళాశాల డ్రామా హాల్‌లో శుక్రవారం గురుపూజోత్సవం, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీ అంబికా జి. లక్ష్మీనారాయణ, విశ్రాంత ప్రిన్సిపాల్ డా. పతిక రమేష్ నారాయణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. పద్మశ్రీ, మై భారత్ ప్రతినిధి బిసాటి భరత్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డా. గీతా బాల తదితరులు హాజరయ్యారు.అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు జీవిత విలువలను బోధిస్తూ మార్గదర్శకులుగా నిలుస్తారని అన్నారు. సమాజానికి ఉత్తమ పౌరులను అందించడంలో వారి సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు.అనంతరం 'ఏక్ పేడ్ మా కే నామ్' అంబాసిడర్ సుంకర నవనీ ఏర్పాటు చేసిన స్టాల్‌తో పాటు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త వర్గ నిర్ధారణ కేంద్రాన్ని అతిథులు పరిశీలించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న 65 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేసి ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఛైర్మన్ డా. గజ్జల లక్ష్మణ ప్రసాద్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సహ వ్యవస్థాపకులు పి. దీపు కిరణ్ రెడ్డి, సభ్యులు ధోని, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, రాయలసీమ ప్రజా సమాఖ్య అధ్యక్షులు గొర్తి వెంకట స్వామి, అధ్యాపకులు, విద్యార్థులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరులో చోరీ నిందితుడు అరెస్ట్

**- 22 గ్రాముల బంగారం,79 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం**




**చెన్నూరు మన జనప్రగతి సెప్టెంబర్ 04:–**చెన్నూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఇంటి చోరీ కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు.జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ సూచనల మేరకు, కడప డీఎస్పీ బాలస్వామి రెడ్డి ఆధ్వర్యంలో కడప సీసీఎస్ పోలీసుల సహకారంతో చెన్నూరు సీఐ షేక్ చాంద్ బాషా,ఎస్ఐ సుభాష్ చంద్రబోస్ సిబ్బందితో కలిసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. చెన్నూరు మండలం కొండపేటకు చెందిన నంద్యాల నరేంద్ర గత జూలై 25న ఇంటికి తాళం వేసి పెండ్లిమర్రికి వెళ్లారు.జూలై 28న తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళం, బీరువా పగలగొట్టి ఉండటంతో పాటు బంగారు కమ్మలు,మాంటిల్లు,ముక్కుపుడకలు,ఉంగరాలు,వెండి పట్టీలు,వెండి మొలతాడు తదితర ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించారు.బాధితుడి ఫిర్యాదు మేరకు చెన్నూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా చాపాడు మండలం మొ్రాయపల్లికి చెందిన కొప్పెర్ల ప్రసన్న కుమార్ (26)ను పోలీసులు అరెస్ట్ చేశారు.వృత్తిరీత్యా డ్రైవర్ అయిన అతని వద్ద నుంచి చోరీకి గురైన సుమారు 22 గ్రాముల బంగారు ఆభరణాలు,79 గ్రాముల వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అనంతరం నిందితుడిని కడపలోని ప్రత్యేక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు కడప సెంట్రల్ జైలుకు తరలించారు.

# దొంగతనం అతని వృత్తి..భక్తి అతని ప్రవృత్తి..!

**దోచుకుంటా గోవిందా..! వెంకన్నకు మొక్కి..క్యాష్ కౌంటర్ ఊడ్చేశాడు**

**చెప్పులు బయటే విడిచి స్వామివారి చిత్రపటం ముందు నమస్కారం**

**ఆ తర్వాత రూ.20 వేల నగదు, వస్తువులు మాయం**





**ఉరవకొండ మన జనప్రగతి సెప్టెంబర్ 04:–** దొంగతనానికి వచ్చాడు.. కానీ దేవుడిని మాత్రం మర్చిపోలేదు. షట్టర్ తాళాలు పగులగొట్టి దుకాణంలోకి ప్రవేశించిన ఓ గుర్తుతెలియని వ్యక్తి.. క్యాష్ కౌంటర్ వద్దకు వెళ్లే ముందు శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటం ముందు భక్తితో నమస్కరించాడు. చెప్పులు బయటే విడిచి, చేతిలోని ఇనుప రాడ్డును పక్కన పెట్టి స్వామివారికి మొక్కిన అనంతరం.. అదే చేతులతో క్యాష్ కౌంటర్‌ను తెరిచి నగదు, వస్తువులు అపహరించాడు. ఈ విచిత్ర ఘటనకు సంబంధించిన సీసీ కెమెరా దృశ్యాలు ప్రస్తుతం ఉరవకొండలో చర్చనీయాంశంగా మారాయి.ఉరవకొండ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని బిగ్‌బజార్‌లో ఆగస్టు 31వ తేదీ అర్ధరాత్రి ఈ చోరీ జరిగినట్లు సమాచారం. అర్ధరాత్రి సమయంలో ఇనుప రాడ్డుతో అక్కడికి వచ్చిన వ్యక్తి షట్టర్ తాళాలను ధ్వంసం చేసి దుకాణంలోకి ప్రవేశించినట్లు సీసీ కెమెరా దృశ్యాల్లో నమోదైనట్లు తెలిసింది. నేరుగా క్యాష్ కౌంటర్ వద్దకు వెళ్లిన అతడు.. అక్కడ ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని చూసి ఒక్కసారిగా ఆగిపోయాడు.**ముందు భక్తి..తర్వాత చోరీ..!** చేతిలోని ఇనుప రాడ్డును పక్కన పెట్టి, చెప్పులు విప్పి బయట ఉంచాడు. అనంతరం స్వామివారి చిత్రపటం ముందు చేతులు జోడించి నమస్కరించాడు. కొన్ని క్షణాల పాటు అక్కడే నిలబడి ప్రార్థించిన అనంతరం తిరిగి క్యాష్ కౌంటర్ వద్దకు వెళ్లి నగదు తీసుకున్నాడు. సుమారు రూ.20 వేల నగదుతో పాటు కొన్ని వస్తువులు అపహరించినట్లు దుకాణ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.మరుసటి రోజు ఉదయం దుకాణం తెరిచిన యజమాని షట్టర్ ధ్వంసమైన విషయాన్ని గుర్తించి లోపల పరిశీలించగా నగదు, వస్తువులు కనిపించకపోవడంతో పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు సీసీ కెమెరా ఫుటేజ్‌ను పరిశీలించగా.. షట్టర్ ధ్వంసం చేయడం, దుకాణంలోకి ప్రవేశించడం, దేవుడి చిత్రపటం ముందు నమస్కరించడం, అనంతరం నగదు తీసుకుని వెళ్లిపోవడం వంటి దృశ్యాలు నమోదైనట్లు తెలిసింది.**వరుస చోరీలతో ప్రజల్లో ఆందోళన** ఇదిలా ఉండగా.. నాలుగు రోజుల క్రితం కూడలి ప్రాంతంలోని ఓ ఎలక్ట్రికల్ షాపులో కూడా ఇదే తరహాలో షట్టర్ ధ్వంసం చేసి చోరీ జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ఉరవకొండలో వరుసగా షట్టర్ ధ్వంసం చేసి దుకాణాల్లో చోరీలు జరుగుతుండటంతో వ్యాపారులు, ప్రజల్లో ఆందోళన నెలకొంది.గతంలో వెంకటస్వామి ఎస్ఐగా పనిచేసిన సమయంలో 36 వరుస దొంగతనాలు జరిగినప్పటికీ వాటి కేసుల్లో పురోగతి, రికవరీపై స్పష్టత లేదని స్థానికులు పేర్కొంటున్నారు. అలాగే సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నహోబిలం దేవస్థానం సమీపంలోని పొలాల్లో రైతులకు చెందిన వ్యవసాయ మోటార్లు చోరీకి గురైన ఘటనలు కూడా గతంలో చోటుచేసుకున్నాయని, వాటి రికవరీపై కూడా నిరాశే మిగిలిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**నేరాలు అధికం.. రికవరీలు స్వల్పం!** ఉరవకొండ పరిసర ప్రాంతాల్లో వరుస చోరీలు, షట్టర్ ధ్వంస ఘటనలు జరుగుతున్నా వాటిని అరికట్టడంలో పోలీసుల నిఘా మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. నేరాలు పెరుగుతున్నా రికవరీలు స్వల్పంగా ఉండటం ఆందోళన కలిగిస్తోందని అంటున్నారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఉరవకొండ ప్రాంతంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు రాత్రివేళల్లో గస్తీ ముమ్మరం చేసి వరుస చోరీలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బీసీలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాను..కుటుంబ గౌరవాన్ని దెబ్బతీస్తే సహించను: మాజీ ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి సెప్టెంబర్ 04:–**బీసీలను తాను ఎప్పుడూ రాజకీయంగా, సామాజికంగా ప్రోత్సహించానని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. అయితే తన కుటుంబ గౌరవానికి భంగం కలిగించే వ్యాఖ్యలు చేస్తే రాజకీయ విమర్శలకు అతీతంగా ప్రతిఘటిస్తానని స్పష్టం చేశారు. శుక్రవారం దొరసానిపల్లెలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన రాజకీయ ప్రస్థానంలో బీసీలకు అనేక పదవులు కల్పించడంతో పాటు వారి రాజకీయ అభ్యున్నతికి సహకరించానని రాచమల్లు తెలిపారు. భీమునిపల్లె లక్ష్మీదేవిని ఐదేళ్ల పాటు మున్సిపల్ చైర్మన్‌గా కొనసాగించానని, శేఖర్ యాదవ్‌ను ఎంపీపీగా, ఆయన భార్యను సర్పంచ్‌గా చేశానని పేర్కొన్నారు. జింకా విజయలక్ష్మికి పద్మశాలీ కార్పొరేషన్ చైర్మన్ పదవి, రమేష్ యాదవ్‌కు ఎమ్మెల్సీ పదవి, యాలం తులశమ్మకు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి దక్కేలా సహకరించానన్నారు.అలాగే పలువురు బీసీలకు కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, డైరెక్టర్లుగా అవకాశాలు కల్పించామని చెప్పారు. రాజకీయ విమర్శలను తాను స్వీకరిస్తానని, అయితే వ్యక్తిగతంగా లేదా కుటుంబ గౌరవానికి భంగం కలిగించే వ్యాఖ్యలను మాత్రం సహించబోనని హెచ్చరించారు.బీసీల పేరుతో రాజకీయ లబ్ధి పొందడం కాకుండా వారి సంక్షేమం కోసం నిజమైన కృషి చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల తీర్పు ఏమిటో తేలిపోతుందని అన్నారు.బీసీలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు సరికాదుమాజీ ఎంపీపీ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ.. బీసీల పేరుతో టీడీపీకి చెందిన కొందరిని మాత్రమే ముందుకు తెచ్చి నియోజకవర్గంలోని ఇతర బీసీలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల సమస్యలపై అన్ని బీసీ వర్గాలు ఐక్యంగా మాట్లాడాలని సూచించారు.మహిళలను గౌరవిస్తూ మాట్లాడాలి,మాజీ మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చి కేవలం కుర్చీకే పరిమితం చేశారన్న వ్యాఖ్యలు సరికావన్నారు. తాను ఐదేళ్ల పాటు పదవికి గౌరవం కల్పిస్తూ బాధ్యతలను సమర్థంగా నిర్వహించానని తెలిపారు. వయస్సు, హోదాను గౌరవిస్తూ మాట్లాడాలని, ముఖ్యంగా మహిళలను గౌరవించాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సి.ఎస్. ఖాజామోహిద్దీన్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ యాలం తులశమ్మ, పట్టణ వైసీపీ మహిళా అధ్యక్షురాలు చింతల దానమ్మ, మాజీ కౌన్సిలర్లు పిట్టా భద్రమ్మ, అరుణ, గంజికుంట రామసుబ్బమ్మ, వైసీపీ నాయకులు భీమునిపల్లె నాగరాజు, బందారు సూర్యనారాయణ, గోటూరు వెంకటేశ్, నల్లదేశి జంగమయ్య, మురళి, రాగా నరసింహారావు, సంజీవకర్ణ, పన్నీటి కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైవీయూ ప్రొఫెసర్లు ముగ్గురికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు

**- పర్యావరణం..క్యాన్సర్ పరిశోధన..**

**కళారంగంలో విశేష సేవలకు గుర్తింపు**



**కడప మన జనప్రగతి సెప్టెంబర్ 04:–**యోగి వేమన విశ్వవిద్యాలయానికి అరుదైన గౌరవం దక్కింది. ఒకే విశ్వవిద్యాలయానికి చెందిన ముగ్గురు ప్రొఫెసర్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపికయ్యారు. పర్యావరణ శాస్త్ర విభాగం ప్రొఫెసర్ తుమ్మల చంద్రశేఖర్, జెనెటిక్స్ అండ్ జీనోమిక్స్ విభాగం ప్రొఫెసర్ లోమడ దక్షాయణి, ఫైన్ ఆర్ట్స్ విభాగాధిపతి డాక్టర్ కోట మృత్యుంజయరావు ఈ పురస్కారాలకు ఎంపికయ్యారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 5న విజయవాడలోని 'ఎ' కన్వెన్షన్ హాల్లో నిర్వహించనున్న గురుపూజోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి చేతుల మీదుగా వీరు పురస్కారాలు అందుకోనున్నారు. ముగ్గురు ఆచార్యుల ఎంపిక పట్ల వైవీయూ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్, రిజిస్ట్రార్ ఆచార్య పద్మతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు. **పర్యావరణ పరిరక్షణలో ప్రొఫెసర్ చంద్రశేఖర్** ప్రొఫెసర్ తుమ్మల చంద్రశేఖర్ పర్యావరణ పరిరక్షణ, ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై విశేష పరిశోధనలు చేస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఎస్సీ, పీహెచ్‌డీ పూర్తి చేసిన ఆయన తైవాన్, దక్షిణ కొరియా, అమెరికాలో పరిశోధనా సేవలు అందించారు. 2009లో వైవీయూలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరి 2024లో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు.శైవలాలు, చేపల నమూనాలు, వాటి వ్యర్థాలను ఉపయోగించి బయోఇథనాల్, బయోహైడ్రోజన్, బయోడీజిల్ ఉత్పత్తిపై పరిశోధనలు చేస్తున్నారు. పీహెచ్‌డీ విద్యార్థులకు మార్గదర్శకత్వం వహిస్తూ పలు పరిశోధనా ప్రాజెక్టులు నిర్వహించారు. అధిక ఇంపాక్ట్ ఫ్యాక్టర్ కలిగిన జర్నల్స్‌లో పరిశోధనా వ్యాసాలు ప్రచురించారు. యంగ్ సైంటిస్ట్, రామన్ ఫెలోషిప్ వంటి పురస్కారాలు అందుకున్నారు. ఎన్ఎస్ఎస్, పర్యావరణ అవగాహన కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్నారు. **క్యాన్సర్ పరిశోధనలో డాక్టర్ దక్షాయణి** ప్రొఫెసర్ లోమడ దక్షాయణి జెనెటిక్స్ అండ్ జీనోమిక్స్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. 17 ఏళ్ల బోధనా, 26 ఏళ్ల పరిశోధనా అనుభవం కలిగిన ఆమె అమెరికాలోని ప్రముఖ క్యాన్సర్ పరిశోధనా సంస్థల్లో పనిచేశారు.క్యాన్సర్, ఆటోఇమ్యూన్ వ్యాధులు, మధుమేహం చికిత్స, నివారణకు బయోజెనిక్ నానోపార్టికల్స్ అభివృద్ధిపై పరిశోధనలు చేస్తున్నారు. జాతీయ సంస్థల నుంచి సుమారు రూ.2.45 కోట్ల పరిశోధనా నిధులు పొందారు. 45 పరిశోధనా వ్యాసాలను అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించారు. డీఎస్‌టీ యంగ్ సైంటిస్ట్ అవార్డు, రామన్ ఫెలోషిప్ సహా పలు పురస్కారాలు అందుకున్నారు. వైవీయూలో పలు విద్యా, పరిపాలనా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. **రాయలసీమ కళావైభవానికి అద్దం పడుతున్న మృత్యుంజయరావు** ఫైన్ ఆర్ట్స్ విభాగాధిపతి డాక్టర్ కోట మృత్యుంజయరావు రాయలసీమతో పాటు రాష్ట్రంలోని విద్యార్థులను కళాకారులుగా తీర్చిదిద్దడంలో విశేష కృషి చేస్తున్నారు. వైవీయూలో 17 ఏళ్లుగా బోధన, పరిశోధన సేవలందిస్తున్న ఆయన బీఎఫ్ఏ నాలుగేళ్ల కోర్సు ప్రారంభానికి కృషి చేశారు.రాయలసీమ ఆలయాల వాస్తు, శిల్పకళ, సంస్కృతిపై ఆరు పుస్తకాలు, దాదాపు 70 పరిశోధనా పత్రాలు ప్రచురించారు. వివిధ జాతీయ సంస్థల భాగస్వామ్యంతో వర్క్‌షాప్‌లు, సెమినార్లు నిర్వహిస్తూ కడప కళా, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని చాటుతున్నారు. పర్యాటకం, హస్తకళల అభివృద్ధికి కూడా కృషి చేస్తున్నారు. పర్యాటక రంగ అవార్డు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, దామెర్ల రామారావు స్మారక పురస్కారం వంటి పలు గుర్తింపులు అందుకున్నారు. వైవీయూ ఆర్ట్ గ్యాలరీ ద్వారా విద్యార్థుల్లో చిత్రకళపై ఆసక్తిని పెంచుతున్నారు.

## మండలంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా నలుగురు ఎంపిక




**రామాపురం మన జనప్రగతి సెప్టెంబర్ 04:-** రామాపురం మండలంలో ప్రతిభావంతులైన నలుగురు ఉపాధ్యాయినులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికకావడం గర్వకారణంగా ఉందని రామాపురం మండల విద్యాశాఖ అధికారులు 1 రామకృష్ణుడు2 జయచంద్ర మరియు మండలంలోని ఉపాధ్యాయులు వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలిపారు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సుజాత, కళ్యాణి భారతి,సరస్వతి మేడం లకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు

## భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

### - శ్రీకృష్ణాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి సెప్టెంబర్ 04:-** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీకృష్ణాలయంలో కృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, బాలసుబ్బరాయుడు, పలువురు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.

## మాధవరం-1లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**సిద్ధవటం, మన జనప్రగతి, సెప్టెంబరు 04:-** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామంలోని శ్రీ భద్రావతి భావనారాయణ సమేత శ్రీ సీతారాముల దేవస్థానంలో కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారి మూలవిరాట్లకు పంచామృత అభిషేకాలు నిర్వహించి, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. శాశ్వత ఉభయ దాతలు అవ్వారు రవిశంకర్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారికి కాయకర్పూరం సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్వామివారి దర్శనానికి భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ శెట్టి పుత్తా శ్రీనివాసులు, అవ్వా రు బాబురావు, సామల చెంగయ్య, పూజారి జింకా సాంబయ్య, నరసింహ, విష్ణుతేజ, కిరణ్య తదితరులు పాల్గొన్నారు.

## యస్.ఎన్.వై.యస్ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**ఒంటిమిట్ట, మన జనప్రగతి, సెప్టెంబరు 04:-** శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని కొండమచుపల్లిలోని ఎస్.ఎన్.వై.ఎస్. సంస్కృత హైస్కూల్లో జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల వేషధారణ, ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రీకృష్ణుడి బాల్య లీలలు, జన్మాష్టమి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## వైభవంగా శ్రీకృష్ణాష్టమి మరియు విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం



**రామాపురం మన జనప్రగతి సెప్టెంబర్ 04:-** మండల కేంద్రమైన రామాపురంలోని హరి హరాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి మరియు విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవాన్ని హిందూ బంధువులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షుడు కొవ్వూరి వీరారెడ్డి మాట్లాడుతూ దేవకీ వసుదేవులకు 8 వ సంతానంగా మధురలోని కంసుడి చెరసాలలో శ్రీకృష్ణుడు జన్మించాడు. కంసుడి నుండి కాపాడటానికి వసుదేవుడు ఆ రాత్రే యమునా నది దాటి రేపల్లెలో యశోద, నందుల వద్ద ఉంచాడనీ ఆయన పెరిగి పెద్దయి షోడశ కళా పరిపూర్ణుడు(16 కలలు) అయ్యాడని తెలిపాడు. జీవితంలో మనిషి ఎలా జీవించాలో తెలిపిన మహనీయుడు కృష్ణుడు అని అన్నారు ముఖ్యంగా కృష్ణుడు ప్రతి మనిషి ధర్మం గా జీవించాలని బోధించాడని ఎక్కడ అధర్మం పెరిగిపోతుందో అప్పుడు తిరిగి మళ్ళీ భూమి మీద నేను జన్మిస్తానని కృష్ణుడు అన్నాడని మానవులు అధర్మాన్ని దూరం పెట్టి ధర్మంగా బ్రతకడం నేర్చుకోవాలని అదే హిందూ మత ధర్మం అని తెలిపారు. హిందూ బంధువుల ప్రయోజనార్థమై 1964 లో ముంబై లోని సందీపుని ఆశ్రమం లో వందల మంది స్వామీజీల ఆశీర్వాదంతో విశ్వాహిందూపరిషత్ ఆవిర్భావం జరిగిందని అప్పటినుంచి హిందూ బంధువులకు అండగా విశ్వహిందూ పరిషత్ అహర్నిశలు పనిచేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కీరెడ్డి పల్లె ప్రకండ అధ్యక్షులు ఆ. ప్రసాద్ రెడ్డి, దామోదర్ నాయుడు (దొర,),భాస్కర్ రెడ్డి, కదిరయ్య, వెంకటరామిరెడ్డి, గౌరీ, సుబ్బరాయుడు రెడ్డయ్య, పూజారి, రాజు, లక్ష్మీరాజు, శ్రీనివాసులు రెడ్డి, సుధాకర్ రెడ్డి మరియు విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైఎస్ఆర్సీపీ జెండా ఎగరాలి

### - వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి





**అన్నమయ్య జిల్లా, మన జనప్రగతి, సెప్టెంబర్ 04:-** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు నాయకులు, కార్యకర్తల సహకారంతో పార్టీకి సంబంధించిన అన్ని కమిటీలను పూర్తి చేసుకున్నామని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పీలేరులో వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్‌నాథ్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ ఐడీ కార్డులు త్వరలో గ్రామ, మండల స్థాయిలోని నాయకులు, కార్యకర్తలకు అందజేస్తామని తెలిపారు. వైఎస్ఆర్సీపీని మరింత బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో ప్రతి స్థానంలో పార్టీ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని శ్రీకాంత్‌రెడ్డి విమర్శించారు. కొత్త పెన్షన్లు, ఇళ్లు, నిరుద్యోగ భృతి, మహిళలకు నెలకు రూ.1,500 తదితర హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి గ్రామం, ప్రతి కుటుంబంలోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కార్యకర్తల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్ఠం చేసి, వైఎస్ఆర్సీపీ విజయమే లక్ష్యంగా సమిష్టిగా పనిచేయాలని కోరారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, రమేష్‌కుమార్‌రెడ్డి, నిస్సార్ అహమ్మద్ తదితర రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల కన్వీనర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన రైల్వే కోడూరు రూరల్ సిఐ

**చిట్వేలి మన జనప్రగతి సెప్టెంబర్ 04:-** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని రైల్వే కోడూరు గ్రామీణ పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, చిట్వేలి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్. వినోద్ కుమార్ చిట్వేలి మండలం లోని యల్లమరాజు చెరువు ను సందర్శించి, వినాయక విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి చేపట్టాల్సిన భద్రతా మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ చెరువులో చిట్వేలి మండలంతో పాటుగా పెనగలూరు మండలం లోని కొన్ని ప్రాంతాల నుంచి సుమారు 100 వరకు వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయనున్న నేపథ్యంలో, పెద్ద సంఖ్యలో భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యుల వాహనాలు వచ్చే అవకాశం ఉందని గుర్తించారు. అందుకు అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని సీఐ సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు, పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో భక్తులకు ఇబ్బంది కలగకుండా తగినంత లైటింగ్ ఏర్పాటు చేయాలని, చెరువు లోని పిచ్చి మొక్కలు, వ్యర్థాలు, ఇతర అవరోధాలను తొలగించి శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. భక్తులు ఉత్సవ కమిటీ సభ్యులు సురక్షితంగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనేలా బారికేడ్లను, భద్రతా ఏర్పాట్లు చేయాలని కోరారు. నిమజ్జనం సమయంలో భక్తుల రద్దీ, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, అత్యవసర పరిస్థితులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా శాంతియుతంగా, సురక్షితంగా సమన్వయంతో నిర్వహించేందుకు రెవెన్యూ, ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ, ఫైర్ అన్ని శాఖలతో సమన్వయము చేసుకొని సమిష్టిగా పనిచేయాలని సీఐ సూచించారు. నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా, సురక్షితంగా, పర్యావరణహితంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.



## ఎస్వీ విద్యామందిర్ హైస్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు




**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 04:-** ఎస్వీ విద్యామందిర్ హైస్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థుల కోసం వివిధ సాంస్కృతిక, సంప్రదాయ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీకృష్ణుడు ఎన్ని కష్టాలు ఎదురైనా ధర్మం, న్యాయం వైపే నిలిచారని అన్నారు. జీవితంలో ఎన్ని సమస్యలు ఎదురైనా విద్యార్థులు ధర్మం, నిజాయితీ, న్యాయం మార్గాన్ని విడిచిపెట్టకూడదని సూచించారు. శ్రీకృష్ణుడు తల్లిదండ్రులను ప్రేమించి, గురువులను గౌరవించి, స్నేహితులతో ఆప్యాయంగా మెలిగారని, విద్యార్థులు కూడా అదే విలువలను జీవితంలో పాటించాలని తెలిపారు. మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించి ఆచరించాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఆటలు, పాటలు, కోలాటం, ఉట్టి కొట్టే కార్యక్రమం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను సందడిగా మార్చారు. ముఖ్యంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ శ్రీ నాగేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. శ్రీకృష్ణుని బోధనలు విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.

## కృష్ణభక్తిలో మునిగిన కృష్ణాపురం




**కలికిరి, మన జనప్రగతి, సెప్టెంబర్ 04:-** కలికిరి మండలం గుట్టపాలెం పంచాయతీ వాడవాండ్లపల్లి సమీపంలోని కృష్ణాపురంలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త బర్నేపల్లి నాగరాజ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలు, విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. రాధాకృష్ణుల విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు, అర్చనలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదానం నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొనడం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాయంత్రం భక్తి పాటలు, కోలాటం, చెక్కభజన కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. భక్తుల పెద్దఎత్తున పాల్గొనడంతో కృష్ణాపురం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

## మామిళ్ళ మంగకు రూ.1.11 లక్షల సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం

- చెక్కును అందిస్తున్న టిడిపి నాయకులు



**సిద్దవటం, మన జనప్రగతి, సెప్టెంబరు 04:-** మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధి పార్వతీపురం గ్రామానికి చెందిన మామిళ్ళ మంగ గొంతు సంబంధిత అనారోగ్య సమస్యతో సీఎంసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రూ.3 లక్షలకు పైగా ఖర్చు చేశారు. ఇటీవల ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోగా, శాసనమండలి సభ్యులు చెన్నంశెట్టి రామచంద్రయ్య సిఫారసుతో రూ.1,11,452 ఆర్థిక సహాయం మంజూరైంది. మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం సిద్దవటం మండల టీడీపీ నాయకులు మామిళ్ళ మంగ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కూటమి పార్టీ నేతలు కడితం రామమోహన్ నాయుడు, పుత్తా శివానంద, అవ్వారు రవిశంకర్, ఉప్పల రామకృష్ణ తదితరులు మామిళ్ళ మంగ కుటుంబ సభ్యులను పరామర్శించి, చెక్కును అందించారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం మంజూరు కావడానికి సహకరించిన కుప్పాల వెంకట సుబ్బయ్యకు మామిళ్ళ సుబ్బయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## చౌడేశ్వరి ఆలయంలో శ్రావణ శోభ

- అమ్మవారి నామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం
- భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చనలు



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి సెప్టెంబర్ 04:** పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు,చౌడమ్మ వీధిలో వెలసిన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో శ్రావణ మాసం 4వ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే అమ్మవారికి సుప్రభాత సేవ,విశేష పంచామృతాభిషేకం, కుంకుమార్చన,మహామంగళహారతి తదితర కైంకర్యాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అమ్మవారు విశేష అలంకారంలో దర్శనమిచ్చారు. శ్రావణ శుక్రవారం కావడంతో ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ఉదయం 10:30 గంటలకు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన పూజలు జరిపారు. ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్,అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ శుక్రవారం,మంగళవారం,పౌర్ణమి లేదా అమావాస్య తిథుల్లో ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి మొక్కుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని తెలిపారు. అభిషేకాలు,కుంకుమార్చనలు చేయించాలనుకునే భక్తులు ఆలయ అర్చకులు మఠం ప్రవీణ్ స్వామిని సంప్రదించాలని సూచించారు. భక్తుల 'జై చౌడమ్మ తల్లి కాపాడమ్మ' నామస్మరణతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక భక్తులు పాల్గొన్నారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
05- 09 - 2026

# నేడు,రేపు ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు

**- అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి: ఈఆర్‌వో చిన్నయ్య**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి సెప్టెంబర్ 04:-** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నేడు రేపు(ఆదివారం)పులివెందుల నియోజకవర్గవ్యాప్తంగా ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు 129పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి (ఈఆర్‌వో) చిన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన పౌరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.2 రోజుల పాటు ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరు కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని అలాగే ఓటరు కార్డులో పేర్లు,చిరునామా,ఇతర వివరాల సవరణలు లేదా మార్పుల కోసం సంబంధిత ఫారాలు సమర్పించవచ్చును అని తెలిపారు.ఓటరు జాబితా నుంచి పేర్ల తొలగింపు లేదా అభ్యంతరాల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లి బీఎల్‌వోలను సంప్రదించి, అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తులు సమర్పించాలని ఈఆర్‌వో సూచించారు.

# స్థానిక సంస్థలలో పోరుకు బీసీవై సమరశంఖం



**చిట్వేలి మన జనప్రగతి సెప్టెంబర్ 04: -** రైల్వేకోడూరు నియోజకవర్గంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ సిద్ధమవుతోంది. పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు రైల్వేకోడూరు నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు ఎన్నికల సమరానికి సన్నద్ధమవుతున్నాయి. ఈ మేరకు నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పార్టీ నియోజకవర్గ నాయకులు రెడ్డిపాకు మహేష్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బీసీవై పార్టీ వ్యూహాన్ని వెల్లడించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50 శాతం సీట్లు కల్పించే దిశగా తమ పార్టీ ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉందని, గ్రామస్థాయి నుంచే వారికి తగిన ప్రాధాన్యం కల్పించాలన్నదే బీసీవై పార్టీ లక్ష్యమని తెలిపారు.రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలకు బీసీవై పార్టీ అభ్యర్థులను బరిలోకి దించనున్నట్లు మహేష్ ప్రకటించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఎదుర్కొనే విధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే గ్రామాల్లో ప్రజలను కలుస్తూ పార్టీ విధానాలను వివరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయాలకు పునాది వంటివని, ఈ ఎన్నికల్లో బీసీవై పార్టీ తన బలాన్ని నిరూపించుకోవాలని మహేష్ పిలుపునిచ్చారు. ప్రతి మండలంలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ బలమైన అభ్యర్థులను గుర్తించాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలకు చేరువ కావాలని కోరారు. బీసీలకు రాజకీయంగా మరింత ప్రాధాన్యం కల్పించడంతో పాటు యువతను రాజకీయాల్లోకి తీసుకురావాలన్న లక్ష్యంతో పార్టీ ముందుకు సాగుతోందన్నారు. స్థానిక ఎన్నికలను ఒక అవకాశంగా తీసుకుని గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఐదు మండలాల్లో ఎన్నికల సన్నాహక కార్యక్రమాలను వేగవంతం చేయనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక, స్థానికంగా పార్టీ బలాబలాలు, ప్రజా సమస్యలు తదితర అంశాలపై త్వరలోనే కార్యాచరణ రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీవై పార్టీ తన ఉనికిని బలంగా చాటడంతో పాటు, ప్రజల మద్దతుతో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతుందని రెడ్డిపాకు మహేష్ స్పష్టం చేశారు. పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేస్తున్నామని, అందులో భాగంగానే రైల్వేకోడూరు నియోజకవర్గం లోనూ ఎన్నికల సన్నాహాలను ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీవై పార్టీ నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.

# ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



**కాకినాడ, మన జనప్రగతి సెప్టెంబర్ 04:-** శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా కాకినాడ నగరంలోని పలు ఆలయాల్లో మహిళలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఘనంగా నిర్వహించారు. రామారావుపేటలోని శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామివారి ఆలయం, శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామివారి ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి.ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయబద్ధంగా వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించారు. వ్రతానికి హాజరైన మహిళలకు ఆలయ సిబ్బంది అమ్మవారి చిత్రపటంతో పాటు చీర, గాజులు, పసుపు, కుంకుమ తదితర వ్రత సామగ్రిని అందజేశారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహిళలు క్రమపద్ధతిలో వ్రత కార్యక్రమంలో పాల్గొని, ఆలయ సిబ్బందికి సహకరించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తుల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ సిబ్బందికి మహిళలు, భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ క్రింది నారాయణరావు (బాబ్జి), ఆలయ ఈవో ఉండవల్లి వీర్రాజు, ఆలయ సిబ్బంది, పలువురు వాలంటీర్లు పర్యవేక్షించారు.

# పుష్పగిరిలో శ్రావణ శుక్రవారం రాజ్యలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చన పూజ



**చెన్నూరు ,మన జన ప్రగతి, సెప్టెంబర్ 04:-**పుష్పగిరి క్షేత్రం చెన్నకేశవ ఆలయం ఆవరణంలో వెలసిన శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారికి శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని కడప అన్నమయ్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 200 మంది మహిళలతో అమ్మవారికి వేద పండితుల చేతుల మీదుగా కుంకుమార్చన పూజలు నిర్వహించారు, కడప చెన్నూరు కాజీపేట మైదుకూరు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ఉదయం ఎనిమిది గంటలకే ఆలయం వద్దకు చేరుకున్నారు, 200 మంది మహిళలు అమ్మవారికి పసుపు కుంకుమ గాజులు తో ఆసీనులు కాగా వారిచేత వేద పండితులు అమ్మవారికి కుంకుమార్చన పూజలు చేయించారు, ఈ కార్యక్రమానికి జిల్లా అన్నమయ్య సేవా ట్రస్ట్ కన్వీనర్ రమాదేవి సభ్యులు ఆవుల. బసిరెడ్డి ధనలక్ష్మి రాజ్యలక్ష్మి శంకర్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి చెన్నకేశవరెడ్డి అనేకమంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు,

# దైవ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ప్రముఖ నాయకులు



**శేరిలింగంపల్లి మన జనప్రగతి సెప్టెంబర్ 04:-** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ లో గల తాజ్ నగర్ లో నూతనంగా నిర్మించిన దేవాలయంలో శ్రీ అభయాంజనేయ స్వామి, శ్రీ విజయ గణపతి స్వామివారి విగ్రహ ప్రతిష్టాపనలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ,జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆపదలను తొలగిస్తూ అభయానిచ్చే దైవం శ్రీ అభయాంజనేయ స్వామి, శ్రీ విజయ గణపతి స్వామివారి ఆశీస్సులు భక్తులందరిపై ఉండాలన్నారు. దేవాలయ నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేయడానికి కృషి చేసిన ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యక్ష అభినందనలు తెలిపారు అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు హన్మంత్ నాయక్ సీనియర్ నాయకులు శేఖర్,సుమన్, వేణు ,రంగస్వామి, శ్రీశైలం, వెంకటేష్, ధర్మ, కృష్ణ, నాగేష్, వెంకన్న, నాగరాజు, సిద్ధు, సాయి, దేవాలయ కమిటీ సభ్యులు,కాలనీ పెద్దలు, ప్రజాప్రతినిధులు,యువకులు,పిల్లలు,మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# భగవద్గీతను పాఠ్యాంశాలలో చేర్చి బోధనలు చేయాలి

**● “గోవర్ధనం” ఆలయ వసతి గదులను ప్రారంభించిన బ్రహ్మశ్రీ విరిజానంద స్వామి**



**చెన్నూరు ,మన జనప్రగతి, సెప్టెంబర్,04:-** శ్రీకృష్ణ జయంతి మరియు శ్రీకృష్ణ అష్టమి పురస్కరించుకొని చెన్నూరు శ్రీ సీతారామ నామ సంకీర్తన క్షేత్రం గోవర్ధనం వసతి గదుల లను శుక్రవారం ఉదయం అంచల ఆనంద శిష్యులు బ్రహ్మశ్రీ వరిజానంద స్వామి ప్రారంభించారు, గణపతి పూజ వాస్తు హోమం గో ప్రవేశం పూర్ణవతి విష్ణు సహస్రనామం పారాయణం పూజలు నిర్వహించారు, అనంతరం ఉపన్యాసం సమావేశంలో బ్రహ్మశ్రీ విరిజా నంద స్వామి మాట్లాడుతూ భగవద్గీత పై రష్యా ఉక్రెన్ సౌదీ అరేబియా అనేక దేశాల్లో భగవద్గీత పట్ల ఆదరణ పెరుగుతున్నదని కొనియాడారు, ఆ ఏ దేశాల్లో భగవద్గీత పట్ల చూపిస్తున్న ఆదరణ ప్రేమ ఆదర్శనీయమన్నారు, భారతదేశంలో కూడా భగవద్గీతను పాఠ్యాంశాల్లో చర్చి విద్యార్థులకు బోధనలు ఇప్పించాలని సూచించారు, కీర్తిశేషులు పూజ శ్రీ భక్త రామదాసు స్వామి సూచించిన భక్త మార్గంలో నడుచుకుంటూ ఇక్కడ చక్కటి వాతావరణం లో రామాలయం రాధాకృష్ణ మందిరం ఆలయ వసతి గదులు నిర్మించడం సంతోష తగ్గ విషయం అన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిన్మయ మిషన్ కడప జిల్లా అధ్యక్షులు, పూజ శ్రీ తురియానంద స్వామి మాట్లాడుతూ భక్తి భావాలు అలవర్చుకున్నప్పుడే దైవ మోక్షం వస్తుందని వివరించారు, తల్లిదండ్రులపై భక్తి భావాలు అలవర్చుకోవాలని సూచించారు ఇక్కడ నిర్మించిన సీతారామ నామ సంకీర్తన క్షేత్రం కీర్తిశేషులు పూజ శ్రీ రామదాసు స్వామి ఆశీస్సులతో ఎన్నో ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు వెళ్తున్నదని వివరించారు, ఈ కార్యక్రమంలో పూజ్యశ్రీ కీర్తిశేషులు రామదాసు స్వామి శిష్యులు, పూజ శ్రీ మాధవ స్వామి, ఆంధ్రప్రదేశ్ మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ దక్షిణ విభాగం విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి మన్యశ్రీ కాకర్ల రాముడు, శ్రీ సీతారామ నామ సంకీర్తన క్షేత్రం సభ్యులు జి ఎన్ భాస్కర్ రెడ్డి, పెద పల్లె జయ భరత్ రెడ్డి( వీరారెడ్డి) ప్రసంగించారు, ఈ కార్యక్రమానికి వందన సమర్పణ మోహన్ రెడ్డి నిర్వహించారు, పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు , ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు, అనంతరం వివిధ సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు,


# పులివెందులకు రైలు మార్గం సుగమం

**● రూ.2,505 కోట్లతో డీపీఆర్ సిద్ధం ● జగన్,అవినాష్ రెడ్డిల నిరంతర కృషితో చిరకాల స్వప్నం సాకారం: వైఎస్సార్‌సీపీ నేతలు**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి సెప్టెంబర్ 04:** వైఎస్సార్‌సీపీ పోరాటం, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి,కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిల ప్రత్యేక చొరవతో పులివెందుల ప్రజల చిరకాల రైల్వే కల సాకారమయ్యే దిశగా అడుగులు పడుతున్నాయని వైఎస్సార్‌సీపీ నేతలు పేర్కొన్నారు.శుక్రవారం భాకరాపురంలోని వైఎస్ జగన్ క్యాంప్ కార్యాలయంలో పార్టీ నేతలు విలేకరుల సమావేశం నిర్వహించారు.ముద్దనూరు పులివెందుల ముదిగుబ్బ పుట్టపర్తి (శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం)105.31 కిలోమీటర్లు అంచనా వ్యయం రూ.2,505 కోట్లు గా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (ఞా=) సిద్ధమై రైల్వే బోర్డుకు చేరిందన్నారు.ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నూరు భాషా సంఘం అధ్యక్షులు రసూల్,మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప,పట్టణ అధ్యక్షుడు ఆల్ గంగాధర్ రెడ్డి మాట్లాడారు.వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే పులివెందుల మీదుగా ప్రత్యామ్నాయ రైల్వే అలైన్‌మెంట్‌ను కేంద్రానికి అధికారికంగా ప్రతిపాదించారని అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రైల్వే శాఖతో చర్చలు జరపగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి స్వయంగా పలుమార్లు రైల్వే మంత్రులను కలిసి వినతిపత్రాలు అందజేశారన్నారు.ఈ ప్రయత్నాల ఫలితంగానే సర్వే పూర్తయి,ప్రస్తుతం ప్రాజెక్టు డీపీఆర్ దశకు చేరుకుందని పులివెందులకు రైల్వే లైన్ రావడం వల్ల రాయలసీమ ముఖచిత్రం మారనుందని నేతలు తెలిపారు.బెంగళూరు వంటి ప్రధాన నగరాలకు మెరుగైన రవాణా సౌకర్యం లభించడంతో పాటు వ్యాపార,విద్య,వైద్య,పారిశ్రామిక రంగాలు గణనీయంగా అభివృద్ధి చెందుతాయన్నారు.కేంద్ర ప్రభుత్వం ఈ డీపీఆర్‌ను వెంటనే ఆమోదించి,నిధులు కేటాయించి పనులను త్వరితగతిన ప్రారంభించాలని వైఎస్సార్‌సీపీ నేతలు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు దశరథరామిరెడ్డి,ఆఫీస్ ఈశ్వరయ్య,మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామట్లపల్లెలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**లింగాల మన జనప్రగతి సెప్టెంబర్ 04:-** మండలం పరిధిలోని రామన్నుతలపల్లె గ్రామంలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు,భక్తులు ఘనంగా నిర్వహించారు.స్వామివారికి ప్రత్యేక అర్చనలు, పంచామృత అభిషేకాలు నేత్రపర్వంగా జరిగాయి. అర్చకులు పలురకాల సుగంధ, ద్రవ్యాలు, పంచామృతాలతో అభిషేకించి, విశేషంగా స్వామివారిని అలంకరించారు. ఉదయం నుంచే భక్తులు తరలివచ్చి దర్శించుకుని కాయ, కర్పూరం చెల్లించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలను ఆలయ కమిటీ పంపిణీ చేశారు. కృష్ణాష్టమి సందర్భంగాకృష్ణ నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది.

# సద్గురు దర్గా మాతాజీ 22వ ఆరాధన మహోత్సవము




**రామాపురం మన జనప్రజతి సెప్టెంబర్ 04:-**శ్లోవ ఓం హ్రీం సర్వ మంగళ మాంగల్యే శివే సర్వార్థ సాధికే శరణ్యే త్ర్యంబికే దేవి దర్గామాతర్నమోస్తుతే హ్రీం ఓంశరణు శరణు మీకు జగదంబ భగవతి శరణు శరణు మీకు దర్గామాత మమ్ము బ్రోవువమ్మ మాపాలి భాగ్యమ్మ దేవి నీవే మాకు దిక్కు సుమాశ్రీశ్రీశ్రీ అఖిలాండకోటి బ్రహ్మాండనాయకి ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ సమర్థ సద్గురు దర్గా మాతాగా అవతరించి అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నీలకంఠరావుపేట సమీపంలో ఉండు దర్బారు నగరంలో వెలసి భక్తులకు వివాహం, సంతానం, ఆర్థికం,ఆరోగ్యము, విద్య, ఉద్యోగము పై ఆరింటి కోరికలను నెరవేరుస్తూ కోరిన వారికి కోరినది అనుగ్రహిస్తున్నారు.స్వస్తిశ్రీ పరాభవ నామ సంవర శ్రావణ కృష్ణ అష్టమి- నవమి 04-09-2026వ తేది శుక్రవారం మరియు 05-09-2026వ తేది శనివారం నందు శ్రీ దర్గా మాతాజీ ఆరాధన మహోత్సవములు జరుపబడుననీ ఆలయ కమిటీ సభ్యులు శ్రీ దర్గా శంకరయ్య సత్యమయ్య స్వాములు తెలిపారు

# పలు గ్రామాలలో గ్రామసభల వేదికగా ఓటర్ల జాబితా పరిశీలన




**బొమ్మనహాల్ మన జనప్రగతి సెప్టెంబర్ 04:-**మండల పరిధిలో పలు గ్రామాలలో ఓటర్ల జాబితాలను డిప్యూటీ ఎంపీడీఓ వెంకటరమణ ఆధ్వర్యంలో గ్రామసభల ద్వారా ప్రజల సమక్షంలో ప్రచురించారు,సభలు నిర్వహించిన గ్రామాలు బండూరు,లింగదహాల్, కలుహోళ,హరేసముద్రం, ఎలంజి,గోవిందవాడ గ్రామాల్లో ఓటర్ల జాబితాలను ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచారు,ఈ డిప్యూటీ ఎంపిడివో వెంకటరమణ మాట్లాడుతూ..తమ తమ ఓటర్ల జాబితాలో తమ పేరు,వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా అనే విషయాలను ప్రజలు పరిశీలించుకునే అవకాశం కల్పించారు,అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, జాబితాలో ఏవైనా తప్పులు, మార్పులు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు, గ్రామసభల ద్వారా ఓటర్లకు జాబితా ప్రచురణపై అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా



**దేవనకొండ మన జనప్రగతి సెప్టెంబర్ 04:**దేవనకొండలో కృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. చిన్నారుల నృత్యాలు, పాటల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే కోలాట ప్రదర్శనతో కార్యక్రమం లో సందడి నెలకొంది. భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను తిలకించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణంలో ఉత్సాహంగా సాగింది. గ్రామ పెద్దలు, నాయకులు, యువత, మహిళలు పాల్గొన్నారు.



మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
05- 09 - 2026

## శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగిన ప్రొద్దుటూరు..!



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి సెప్టెంబర్ 04:–** స్థానిక శివాలయం వీధిలోని శ్రీకృష్ణాలయంలో శ్రీకృష్ణాలయ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి వేణుగోపాలస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతం, గోక్షీరంతో అభిషేకాలు నిర్వహించి, పట్టువస్త్రాలు, వెండి కవచాలు, పూలమాలలతో సుందరంగా అలంకరించారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి, టీడీపీ పట్టణాధ్యక్షుడు చల్లా రాజగోపాల్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం టీటీడీ కల్యాణ మండపంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టడంతో పాటు ఉట్టికొట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణుడి ఉత్సవమూర్తులను రథంపై కొలువుదీర్చి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.గ్రామోత్సవంలో డప్పువాయిద్యాలు, కూచిపూడి, భరతనాట్యం, చక్కభజన, కోలాటం ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను తిలకించారు. కార్యక్రమంలో యాదవ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి బాలసుబ్బరాయుడు యాదవ్, కార్యదర్శి రాచగొల్ల వెంకటరమణ యాదవ్, కోశాధికారి శ్రీనివాసులు, యాదవ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## చెన్నూర్‌లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**- ప్రతిఇంట మువ్వగోపాలుడు గోపికల సందడి**



**చెన్నూరు మన జనప్రగతి సెప్టెంబర్ 04:–**చెన్నూరు మండల వ్యాప్తంగా ప్రతి ఇంట శ్రీకృష్ణ అష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి, చెన్నూరు సీతారామ నామ సంకీర్తన క్షేత్రంలో వెలసిన రాధాకృష్ణ భజన మందిరంలో శుక్రవారం ఉదయం అర్చకులు అభిషేక పూజలు నిర్వహించి ఇరువురికి పూలతో అలంకరించారు, హరే కృష్ణ హరే రామ భజనలు నిర్వహించారు, చెన్నూరు నాగలకట్ట వీధిలో వెలసిన ఇస్కాన్ భజన మందిరంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు భజనలు నిర్వహించారు, చెన్నూరు మండలం కొండపేట గ్రామంలో వెలసిన బలరామకృష్ణ మందిరంలో ఇస్కాన్ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు, శ్రీ కృష్ణాష్టమిభా గంగా ప్రతి ఇంట చిన్నారులకు తల్లిదండ్రులు గోపాలుడు గోపిక వేషధారణలతో అలరింప జె చేశారు, వివిధ పాఠశాలల్లో ముందస్తుగా గురువారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు,

## 12వ రోజుకు చేరిన న్యాయవాదుల నిరసన




**కర్నూలు బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 04:–**కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరాహార దీక్షలు 12వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం దీక్షలను ఉద్దేశించి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు చంద్రుడు మాట్లాడారు. శాశ్వత బెంచ్ ఏర్పాటు చేసేంతవరకు పోరాటం ఆగదని అన్నారు. కృష్ణాష్టమి సందర్భంగా న్యాయవాదులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. కోర్టు విధులకు హాజరయ్యే సమయంలో ధరించే న్యాయవాదుల దుస్తులకు బదులుగా సివిల్ డ్రెస్‌లో నిరాహార దీక్షలో పాల్గొన్నారు. 12వ రోజు దీక్షలో ఈదుల బాలాజీ రెడ్డి, జి. మురళీకృష్ణ, ఏ. నేతన్య, ఎం. రాజేంద్ర ప్రసాద్, ఎం. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నల్లచెరువుపల్లిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు నివాళి

**కంబటి శ్రీనివాసులు మృతికి సంతాపం తెలిపిన పార్టీ నాయకులు**

**కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన మండల వైకాపా కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి**






**వేముల,మన జన ప్రగతి, సెప్టెంబర్ 04:–** వేముల మండల పరిధిలోని స్థానిక నల్లచెరువుపల్లికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ కార్యకర్త కంబటి శ్రీనివాసులు గత సంవత్సర కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చందడం జరిగింది. అయితే ఈ విషయం తెలుసుకున్న వేముల మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి పార్టీ నాయకులతో కలిసి ఆయన కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. శ్రీనివాసులు మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి,ఆయన కుమారుడు ప్రభాకర్, భార్య అంజనమ్మ, మాజీ సర్పంచ్ వెంకటేష్‌లను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసిన కార్యకర్తగా అందించిన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి కుటుంబ సభ్యులతో పాటు పార్టీ శ్రేణులకు కూడా తీరని లోటని పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఎంపీటీసీ నరసింహారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చిన్నరెడ్డి,జనార్దన్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి,శ్రీనివాసరెడ్డి,ఎస్సీ నాయకులు గంగులయ్య, రామాంజనేయులు, వెంకటరమణతో పాటు పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని కంబటి శ్రీనివాసులుకు నివాళులర్పించారు.

## యువత సేవా భావంతో ముందుకు సాగాలి

**- రక్తదానం ద్వారా ప్రాణదాతలు కావాలి: జేబీవీఎస్ ది ప్రిజర్వర్ సేవా సమితి**




**కడప మన జనప్రగతి సెప్టెంబర్ 04:–**కడప,అన్నమయ్య జిల్లాల స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్త వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటి రోజు కడప బాలాజీనగర్ రోడ్ నంబర్ 13లోని యూత్ హాస్టల్‌లో జేబీవీఎస్ ది ప్రిజర్వర్ సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాతలతో శిబిరం సందడిగా మారింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా రెవెన్యూ అధికారి కె. మల్లికార్జునుడు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో రక్తదానం ఎంతో కీలకమని అన్నారు. యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా చెడు వ్యసనాలకు దూరంగా ఉండటంతో పాటు సమాజానికి ఉపయోగపడే మార్గంలో పయనిస్తారని తెలిపారు. “రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి” అనే నినాదంతో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లా యువ అధికారి దీపక్ జేమ్స్ రక్తదానం చేసి మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుందని తెలిపారు. యువత ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎప్పుడూ వెనుకాడకూడదని సూచించారు. రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన సంస్థ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీర సుదర్శన రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప రైసింగ్ స్టార్స్ అధ్యక్షుడు డాక్టర్ ఓ.వి.రెడ్డి, సంయుక్త కార్యదర్శి ఆదూరి శివశంకర్ రెడ్డి పాల్గొని రక్తదాతలను అభినందించారు. కడప, అన్నమయ్య జిల్లాల వ్యాప్తంగా నిర్వహిస్తున్న రక్త వారోత్సవాలను స్ఫూర్తిగా తీసుకుని మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. గత మూడు సంవత్సరాలుగా వాతావరణ మార్పుల ప్రభావంతో ఈ కాలంలో రక్త నిల్వలకు కొంత ఇబ్బంది ఏర్పడుతోందని రిమ్స్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఇలాంటి సమయంలో రక్త వారోత్సవాల నిర్వహణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేబీవీఎస్ సంస్థ వ్యవస్థాపకుడు మద్దేపల్లి అశోక్, సంస్థ సభ్యులు కాశి, అఖిలేష్, గణేష్, వీరాచారి, ప్రదీప్, రెడ్డయ్య, జస్వంత్, అరవింద్‌తో పాటు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరలక్ష్మీ వ్రతాల సందర్భంగా గ్రంధి అసంతృప్తి



**కాకినాడ మన జనప్రగతి సెప్టెంబర్ 04:–**వరలక్ష్మీ వ్రతాల సందర్భంగా కాకినాడలోని శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి ఆలయంలో చోటుచేసుకున్న పరిణామాలపై ఆలయ కమిటీ చైర్మన్, ప్రముఖ వ్యాపారవేత్త గ్రంధి నారాయణరావు (బాబ్జి) అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, ప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని కోరుతూ ఎన్నికల సమయంలో కీలక బాధ్యతలు నిర్వహించానని గ్రంధి నారాయణరావు తెలిపారు. ఆలయ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించిన ప్రతిసారీ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేశానని, అయితే తాను చేసిన సేవలను ఎప్పుడూ గొప్పగా చెప్పుకోలేదన్నారు. నగర ప్రజలకు తన సేవల గురించి తెలుసునని పేర్కొన్నారు. ఆలయ నిర్వహణలో భక్తులకు, ఆలయ ప్రతిష్ఠకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నానని చెప్పారు. అయితే కొంతమంది నాయకులు ఆలయ ఈవోను అడ్డుపెట్టుకుని తనను అవమానించే రీతిలో వ్యవహరించారని ఆయన ఆరోపించారు. ఈ పరిణామం తనను తీవ్రంగా బాధించిందని, ఎంతో అవమానంగా భావిస్తున్నానని తెలిపారు. వరలక్ష్మీ వ్రతాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూలో వచ్చిన గ్రంధి నారాయణరావు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడి వ్యవహారశైలి తనకు ఆశ్చర్యం కలిగించిందని వ్యాఖ్యానించారు. ఈ అంశంపై త్వరలోనే పూర్తి స్థాయిలో స్పందిస్తానని చెప్పి ఆలయం నుంచి వెనుదిరిగారు. గ్రంధి నారాయణరావు చేసిన ఆరోపణలపై సంబంధిత నాయకులు, ఆలయ ఈవో వివరణ ఇవ్వాల్సి ఉంది.

## అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

- **రుక్మిణి,సత్యభామ సమేత శ్రీకృష్ణుడి కల్యాణోత్సవం**
- **భారీగా తరలివచ్చిన భక్తులు,అన్నదాన వితరణ**





**సింహాద్రిపురం మన జనప్రగతి సెప్టెంబర్ 04:** మండల కేంద్రమైన సింహాద్రిపురంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు విజయ రంగనాయకుల ఆధ్వర్యంలో రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణుడి తిరుకల్యాణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. ఉదయం వేళ స్వామివారికి పంచామృతాభిషేకాలు, విశేష అలంకరణలు, ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం జరిగిన కల్యాణ వేడుకను తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం భక్తుల కోలాటాలు,చెక్కభజనలు, మేళతాళాల నడుమ ప్రత్యేక వాహనంలో స్వామివారి గ్రామ రథోత్సవం వైభవంగా సాగింది. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ వేడుకల్లో ఆలయ ధర్మకర్త కుటుంబ సభ్యులు,ఆలయ కమిటీ ప్రతినిధులు,నిర్వాహకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలి

- **ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ విజయ ప్రకాష్**



**వేంపల్లె మన జన ప్రగతి సెప్టెంబర్ 04:–**ట్రిపుల్ ఐటీ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలని డైరెక్టర్ ఆచార్య గడ్డం విజయ ప్రకాష్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా యువత సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ – 2026 లో భాగంగా ఆర్జీయూకేటీ ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ లో విద్యార్థులు శుక్రవారం తమ వినూత్న ఆవిష్కరణలను ప్రదర్శించారు. వివిధ ఇంజనీరింగ్ బ్రాంచీల కు చెందిన 119 టీముల విద్యార్థులు విద్యార్థులు వివిధ విభాగాల్లో అభివృద్ధి చేసిన నూతన అప్లికేషన్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ పోటీలలో పాల్గొన్న 119 బృందాలలో 50 ఉత్తమ బృందాలను ఎంపిక చేసి జాతీయ స్థాయికి పంపుతామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో ఆవిష్కరణలు, విశ్లేషణాత్మక ఆలోచన శక్తి బహిర్గతమవుతుందని, భవిష్యత్తులో ఆర్జీయూకేటీ ప్రతిష్ఠ మరింత పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ఉత్తమంగా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏవో రవికుమార్, అకడమిక్ డీన్ రమేష్ దండుకర్, ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.


## గురువే జ్ఞానజ్యోతి, భావితరాల దిక్సూచి..!

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి శుభాకాంక్షలు**



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 04:–** తల్లిదండ్రులు జన్మనిస్తే..గురువులు జీవితానికి అర్థం నేర్పిస్తారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. విద్యార్థుల్లో జ్ఞానాన్ని వెలిగించి, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే మహాశిల్పులు ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురు సమాజానికి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గురువు చెప్పే ఒక్క మాట.. విద్యార్థి జీవితాన్ని మార్చగలదు. గురువు చూపే ఒక్క దారి.. భవిష్యత్తుకు బాటలు వేయగలదని అన్నారు. గురువు కేవలం పాఠ్యాంశాలను బోధించే వ్యక్తి మాత్రమే కాదని..మంచి వ్యక్తిత్వాన్ని, క్రమశిక్షణను, ఆత్మవిశ్వాసాన్ని, మానవతా విలువలను విద్యార్థుల్లో పెంపొందించే మార్గదర్శి అని తెలిపారు. దేశానికి గర్వకారణమైన తాత్వికవేత్త, విద్యావేత్త, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం భారతీయ సంస్కృతిలో గురువుకు ఉన్న అత్యున్నత స్థానానికి ప్రతీక అని అన్నారు. విద్య, తాత్వికత, జ్ఞాన రంగాలకు డాక్టర్ రాధాకృష్ణన్ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. గురువు లేకుండా విద్య లేదు.. విద్య లేకుండా వికాసం లేదు.. విద్య లేకుండా సమాజ ప్రగతి సాధ్యం కాదు అని పేర్కొన్నారు. ఒక తరాన్ని మాత్రమే కాదు.. భవిష్యత్తులో దేశాన్ని నడిపించే ఎన్నో తరాలను తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయుల చేతుల్లో ఉందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ అమలు చేసిన అమ్మఒడి,విద్యాదీవెన,వసతిదీవెన, నాడునేడు వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాల విజయవంతమైన అమలులో ఉపాధ్యాయుల పాత్ర, సహకారం ఎనలేనిదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు చూపుతున్న అంకితభావం, నిరంతర కృషి అభినందనీయమన్నారు. నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలు..వారి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే శిల్పులు గురువులే అని అన్నారు. ప్రతి విద్యార్థి విజయానికి వెనుక ఒక గురువు కృషి, ప్రోత్సాహం, ఆశీర్వాదం ఉంటుందని పేర్కొన్నారు. అందుకే జీవితంలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘన నివాళులర్పిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ..సమాజానికి జ్ఞానాన్ని పంచుతూ.. దేశ ప్రగతికి బాటలు వేస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడికి గడికోట శ్రీకాంత్ రెడ్డి హృదయపూర్వక ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన గొల్ల సాత్విక



**దేవనకొండ మన జనప్రగతి సెప్టెంబర్ 04:**దేవనకొండ మండలం వెలమకూరు గ్రామానికి చెందిన పోలీస్ గొల్ల బయన్నజ్యోతి దంపతుల కుమార్తె గొల్ల సాత్విక 461 మార్కులు సాధించి ఎస్వీ యూనివర్సిటీ, తిరుపతి మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. తన ప్రతిభతో వైద్య విద్యలో సీటు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. సాత్విక పట్టుదల, కృషిని అభినందిస్తూ ఆమెను ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో చదువులో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని మంచి వైద్యురాలిగా ఎదిగి పేద, సామాన్య ప్రజలకు సేవలందించాలని వారు ఆకాంక్షించారు. ఆమె విజయం గ్రామంలోని విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని గ్రామస్థులు పేర్కొన్నారు.

# ఘనంగా పట్టణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు






**కడప మన జనప్రగతి సెప్టెంబర్ 04:**-కడప నగరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి.నగరంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు, నివేదనలు, మంగళహారతులు నిర్వహించడంతో భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి.ద్వారకానగర్‌లోని శ్రీకృష్ణ ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వై జంక్షన్‌లోని శ్రీ రాధాగోవిందం మందిరం, అష్టలక్ష్మి కళ్యాణ మండపంలో గోపూజ నిర్వహించారు. రాయచోటి రోడ్డులోని ఊట్కూరు వద్ద గల వేణుగోపాలస్వామి దేవస్థానంలో రుక్మిణి,సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కల్యాణోత్సవం, అన్నదానం, సాయంత్రం గ్రామోత్సవం, ఉట్టి కొట్టే కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో ప్రముఖ నాయకులు, అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. హిందూ ఐక్యవేదిక అధ్యక్షుడు విజయానంద రెడ్డి ఆహ్వానం మేరకు ఇస్కాన్ టెంపుల్ ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల్లో భక్తిభావం పెంపొందితే మంచి ప్రవర్తన, నియమ నిబద్ధత అలవడుతుందని అన్నారు. 'మానవసేవే మాధవసేవ' అనే భావనను ప్రజలు ఆచరిస్తున్నారని తెలిపారు. శ్రీకృష్ణుడి లీలలు, ఆయన బోధనలు సమాజంలోని పేద, బడుగు, బలహీన వర్గాలకు సేవ చేయాలనే స్ఫూర్తిని అందిస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో జ్యోతి నీరజ, ఉపేంద్రకుమార్,తృప్తి, అభిషేక్, అభినందన్ కృష్ణ, శంకర్, విశ్వ, ఐక్యవేదిక అధ్యక్షుడు ఆనంద్‌కుమార్ రెడ్డి, ఆలయ పూజారులు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆద్యంతం ఆధ్యాత్మికం పులివెందులలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**వైభవంగా రాధాకృష్ణుల కల్యాణోత్సవం**

**ఆకట్టుకున్న ఉట్టి ఉత్సవం, కోలాట నృత్యాలు**

**స్వామివారికి బంగారు ఆభరణాల వితరణ**









**పులివెందుల అర్బన్ మన జనప్రగతి సెప్టెంబర్ 04:** పులివెందుల భాకరాపురం రింగ్ రోడ్డులోని శ్రీకృష్ణ ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి.ఆద్యంతం ఆధ్యాత్మిక శోభతో కొనసాగిన ఈ ఉత్సవాల్లో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని వేణుగోపాలస్వామిని దర్శించుకున్నారు.ఉదయం ఆలయ కమిటీ చైర్మన్ ధరణి రమణ,ప్రధాన అర్చకులు,కమిటీ సభ్యుల పర్యవేక్షణలో స్వామివారికి విశేష అభిషేకాలు,పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారిని విశేష అలంకరణలో తీర్చిదిద్ది భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.సంప్రదాయబద్ధంగా నిర్వహించిన రాధాకృష్ణుల కల్యాణోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.అనంతరం విచ్చేసిన భక్తులందరికీ భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ చేపట్టారు.మధ్యాహ్నం నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో స్థానిక యువత అత్యంత ఉత్సాహంతో పోటీపడ్డారు.మహిళలు ప్రదర్శించిన సాంప్రదాయ కోలాట నృత్యాలు,భక్తి గీతాలు ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాయంత్రం 7 గంటలకు వేణుగోపాలస్వామి ప్రాకారోత్సవం అత్యంత శోభాయమానంగా జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాలంటీర్లతో విస్తృత ఏర్పాట్లు చేసి,అల్పాహార వితరణ అందించారు. **తరలివచ్చిన ప్రముఖులు..ఆభరణాల వితరణ** ఈ వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.వైఎస్సార్సీపీ మున్సిపల్ ఇన్‌ఛార్జ్ మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,వైఎస్ సునీతమ్మ-రాజశేఖర్ రెడ్డి దంపతులు పూజల్లో పాల్గొన్నారు.స్వామివారి అలంకరణ నిమిత్తం ఆభరణాలను వితరణగా అందించిన 'సుబ్బయ్య అండ్ కో', 'శ్రీకృష్ణ జ్యువెలర్స్' ప్రతినిధులు పబ్బతి దక్షిణామూర్తి,రాజశేఖర్ గుప్తాలను ఆలయ చైర్మన్ ధరణి రమణ సత్కరించి,తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయ అభివృద్ధికి,వేడుకల విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ చైర్మన్ ధరణి రమణ కృతజ్ఞతలు తెలిపారు.

# వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి: వేంపల్లె సీఐ నరసింహులు



**వేంపల్లె మన జనప్రగతి సెప్టెంబర్ 04:**-వేంపల్లె లో త్వరలో జరిగే వినాయక చవితి పండుగ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని అర్బన్ సీఐ నరసింహులు పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్రవారం సాయంత్రం హిందూ, ముస్లిం సోదరులతో ఆయన శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలకు సంబంధించి విగ్రహాల ఏర్పాటు ఇతరత్రా వాటికి సంబంధించి ప్రభుత్వం కొన్ని నియమ నిబంధనలు విధించిందన్నారు.వాటిని అనుసరించే ప్రతి ఒక్కరూ వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. గణేష్ విగ్రహాల పందిళ్లకు లైటింగ్, ఇతరత్రా భద్రత ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎస్ఐ తిరుపాల్ నాయక్, రాష్ట్ర మైనారిటీ ఫైనన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్, భాజపా నేతలు పుష్పలత నాయక్, దొంతు సుమన్, తెదేపానేతలు ఎల్బీఆర్ భాస్కర్ రెడ్డి, తెలంగాణ వలీ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ పేరుతో సైబర్ మోసాలబారిన పడవద్దు

**- సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**కర్నూలు బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 04:**- ఓటర్ల జాబితా సవరణ, ఓటరు కార్డులో పేర్లు, వివరాల మార్పుల పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశం ఉందని అలాంటి మాటలు నమ్మి ప్రజలు మోసపోరాదని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు.శుక్రవారం ఆయన ఈ సందర్భంగా ఓ ప్రకటనలో తెలిపారు.ఎన్నికల సంఘం ప్రతినిధులుగా పరిచయం చేసుకొని, ఓటరు వివరాలు తప్పుగా ఉన్నాయని, దరఖాస్తు తిరస్కరణకు గురైందని చెప్పి సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.అనంతరం వాట్సాప్ ద్వారా నకిలీ లింకులు, అనుమానాస్పద ఏపీకే ఫైల్స్ పంపించి, తక్కువ మొత్తంలో ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలంటూ బ్యాంకు, కార్డు వివరాలు,ఓటిపిలు సేకరించి నగదు కాజేసే అవకాశం ఉందన్నారు.జిల్లా ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన జాగ్రత్తలను ఎస్పీ గారు సూచించారు.వాట్సాప్, ఎస్ఎంఎస్ ద్వారా వచ్చే తెలియని లింకులు, ఏపీకే ఫైల్స్‌ను ఓపెన్ చేయవద్దు, డౌన్‌లోడ్ చేయవద్దు అన్నారు.చిన్న మొత్తంలో ఫీజు చెల్లించాలంటూ వచ్చే సందేశాలను నమ్మవద్దు అని సూచించారు.బ్యాంకు ఖాతా వివరాలు, వంటి రహస్య సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దు.ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించి అధికారిక ఎన్నికల సంఘం సేవలను మాత్రమే వినియోగించాలి.ఓటరు జాబితా సవరణ, పేరు తిరస్కరణ, వివరాల మార్పులు లేదా చేర్పులపై ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత గ్రామ పంచాయతీ లేదా పట్టణ పరిధిలోని బూత్ లెవల్ ఆఫీసర్ ను నేరుగా కలిసి సందేహాలను నివృత్తి చేసుకొని, వివరాలను ధృవీకరించుకోవాలని ఎస్పీ సూచించారు.అనుమానాస్పద ఫోన్ కాల్స్ లేదా సందేశాలు వస్తే స్పందించకుండా సంబంధిత అధికారుల ద్వారా నిజ నిర్ధారణ చేసుకోవాలి.సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని, అలాగే cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు.



# కృష్ణాష్టమి వేళ శిల్పారామంలో సందడి


**- ఘనంగా ఉట్టి కొట్టే కార్యక్రమం**






**పులివెందుల అర్బన్ మన జనప్రగతి సెప్టెంబర్ 04:** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకుని స్థానిక శిల్పారామంలో శుక్రవారం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు, జానపద కళల విశిష్టతను భావితరాలకు తెలియజేయాలనే లక్ష్యంతో ఈ వేడుకను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు,మహిళలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. యువకుల కేరింతలు, ఉత్సాహం నడుమ ఉట్టి కొట్టే పోటీలు ఆద్యంతం అలరించాయి.మరోవైపు, ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బాలకృష్ణుడి 'సెల్ఫీ బ్యానర్' సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది.సందర్శకులు, చిన్నారులు ఉత్సాహంగా సెల్ఫీలు దిగుతూ పండుగ వేళ ఆనందం వ్యక్తం చేశారు.శిల్పారామం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.సుధాకర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫీల్డ్ సూపర్‌వైజర్లు ఇస్మాయిల్ సాహెబ్,కిషోర్,సాంబశివుడు మరియు సిబ్బంది పాల్గొన్నారు.సాంప్రదాయబద్ధంగా సాగిన ఈ వేడుకలతో శిల్పారామ ప్రాంగణమంతా పండుగ శోభ సంతరించుకుంది.


# అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు డ్రోన్ బీట్: వేంపల్లె సీఐ నరసింహులు



**వేంపల్లె మన జన ప్రగతి సెప్టెంబర్ 04:**ఆయా గ్రామాల్లో నెలకొన్న అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకే డ్రోన్ బీట్ నిర్వహించినట్లు వేంపల్లి పట్టణ సీఐ నరసింహులు పేర్కొన్నారు.జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాల నియంత్రణలో భాగంగా వేంపల్లి లో పోలీసులు డ్రోన్ బీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని ఫ్రెండ్స్ కేఫ్ ప్రాంతం, ఎన్టీఆర్ సర్కిల్, రాజీవ్ నగర్ కాలనీ, అలవలపాడు రోడ్, హనుమాన్ జంక్షన్, కడప రోడ్, గాజులపేట గ్రామంలోని పార్క్ ప్రాంతం, గండి రోడ్ మరియు అలిరెడ్డిపల్లి రోడ్ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ ద్వారా విస్తృతంగా నిఘా చేపట్టారు.ప్రధానంగా జూదం, బహిరంగంగా మద్యం సేవించడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి అరికట్టడం లక్ష్యంగా ఈ డ్రోన్ బీట్ నిర్వహించినట్లు సీఐ తెలిపారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శాంతిభద్రతలను పరిరక్షించేందుకు పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తారని, జూదం, బహిరంగంగా మద్యం సేవించడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# తొండూరులో ఘనంగా రథోత్సవం

**● శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఉత్సవమూర్తుల ఊరేగింపు**



**తొండూరు మన జనప్రగతి సెప్టెంబర్ 04:**శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా తొండూరు గ్రామంలో శుక్రవారం వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, రథోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఉదయం నుంచే భక్తులు ఆలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పురవీధుల్లో రథోత్సవంగా ఊరేగించారు. గ్రామ ప్రజలు, భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. గ్రామ ప్రజల సహకారంతో రథోత్సవం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నాగరాజు శర్మతో పాటు గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బందరులో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**- మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో వేడుకలు**

**మచిలీపట్నం, మన జనప్రగతి, సెప్టెంబర్ 04:**-మచిలీపట్నంలో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బందరుకోట రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గోవులకు నైవేద్యం సమర్పించారు. భక్తులతో కలిసి కోలాటం, కర్రసాము, ఉట్టి కొట్టే కార్యక్రమాల్లో పాల్గొన్నారు.గొడుగుపేటలో శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలో చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలను తిలకించారు. సర్కిల్‌పేట సంతాన వేణుగోపాలస్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకుని, ఆర్.గొల్లపాలెంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే తన గోశాలలో గోవులకు పలహారం అందించారు.మంత్రి మాట్లాడుతూ కృష్ణాష్టమి కేవలం పండుగ మాత్రమే కాదని, సమాజానికి ధర్మమార్గాన్ని, కర్మ సిద్ధాంతాన్ని బోధించే గొప్ప సందేశమని అన్నారు. ధర్మాన్ని రక్షిస్తే మనల్ని రక్షించే బాధ్యత పరమాత్ముడు తీసుకుంటాడని పేర్కొన్నారు. శ్రీకృష్ణుడి కృపతో రాష్ట్రంలోని ప్రతి ఇంటా సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# ఆలోచనలను తీర్చిదిద్దే భవిష్యత్తు నిర్మాతలు ఉపాధ్యాయులు: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



**విజయవాడ, మన జనప్రగతి, సెప్టెంబర్ 04:**- ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాల్లో విజ్ఞానం, నైపుణ్యాలు, విలువలు, స్ఫూర్తిని నింపి వారి భవిష్యత్తును తీర్చిదిద్దే నిర్మాతలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా దేశంలోని ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వంటి మహనీయులు ఉపాధ్యాయ వృత్తికి ఇచ్చిన ప్రాధాన్యతను రాష్ట్రపతి గుర్తుచేశారు. సామర్థ్యం, నైతిక విలువలు, అంకితభావం ఉపాధ్యాయులను పూజనీయులుగా మారుస్తాయని పేర్కొన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థుల్లో స్వతంత్ర ఆలోచన, ప్రశ్నించే తత్వం, తార్కిక దృష్టి, నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందించాలని సూచించారు. బోధన అనేది కేవలం వృత్తి కాదని, భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే పవిత్రమైన బాధ్యత అని అన్నారు.తాను విద్యార్థిగా ఉన్నప్పుడు తన ఉపాధ్యాయుల నుంచి పొందిన ప్రేమ, ప్రోత్సాహం తన జీవితంపై ఎంతో ప్రభావం చూపాయని ద్రౌపదీ ముర్ము తెలిపారు. ఒడిశాలోని రాయరంగ్‌పూర్‌లో తాను ఉపాధ్యాయురాలిగా పనిచేసిన అనుభవాలను కూడా గుర్తుచేసుకున్నారు.విద్యార్థుల భద్రత, సంక్షేమం, అభివృద్ధికి ఉపాధ్యాయులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, తల్లిదండ్రులు వారిపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని రాష్ట్రపతి సూచించారు. నైతిక విలువలు, శాస్త్రీయ దృక్పథం, పర్యావరణ పరిరక్షణ, దేశభక్తి, మానవతా విలువలతో కూడిన విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులను ప్రతి పౌరుడు గౌరవించాలని, వారి మార్గదర్శకత్వంలో నిరంతరం నేర్చుకుంటూ భారత్‌ను అగ్రగామి దేశంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు.

# ఆలయాలలో ప్రసిద్ధిగాంచిన గండి క్షేత్రం

### గండి శ్రీ వీరాంజనేయస్వామి ఆలయం
### శ్రీరాముడి పాదస్పర్శతో పావనమైన పుణ్యక్షేత్రం
### థామస్ మన్రోకు కనిపించిన బంగారు తోరణం
### నేటికీ ఆసక్తికరమైన చారిత్రక గాథ

**పులివెందుల/వేంపల్లి మన జనప్రగతి సెప్టెంబర్ 04:** కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం లోని వేంపల్లి – రాయచోటి మార్గమధ్యంలో పాపాఘ్ని నది తీరాన, కొండల మధ్య ప్రకృతి ఒడిలో కొలువైన గండి శ్రీ వీరాంజనేయస్వామి ఆలయం రాయలసీమలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాల్లో ఒకటి. పురాణ ప్రాశస్త్యం, ఆధ్యాత్మిక విశ్వాసం, ప్రకృతి సౌందర్యం, చారిత్రక విశేషాలతో గండి క్షేత్రం ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. పాపాఘ్ని నది ఇక్కడ రెండు కొండల మధ్యగా ప్రవహిస్తూ సహజమైన గండిని ఏర్పరచడంతో ఈ ప్రాంతానికి 'గండి' అనే పేరు వచ్చిందని స్థానికంగా చెబుతారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో స్వామివారి ప్రత్యేక ఉత్సవాలు నిర్వహిస్తారు. ఆ సమయంలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు గండి క్షేత్రానికి తరలివస్తారు.



## శ్రీరాముడే ఆంజనేయుడి రూపాన్ని చిత్రించాడని స్థలపురాణం

గండి క్షేత్ర స్థలపురాణం శ్రీరామాయణ కాలంతో ముడిపడి ఉంది. పురాణ కథనం ప్రకారం, సీతాదేవిని రావణుడు అపహరించిన తరువాత శ్రీరామలక్ష్మణులు ఆమె కోసం అన్వేషిస్తూ గండి ప్రాంతానికి చేరుకున్నారు. అప్పట్లో గండి ప్రాంతాన్ని వాయుక్షేత్రంగా భావించేవారని, అక్కడ వాయుదేవుడు తపస్సు చేసుకుంటూ ఉండేవాడని స్థలపురాణం చెబుతోంది. శ్రీరామలక్ష్మణులను చూసిన వాయుదేవుడు వారికి ఆతిథ్యం ఇవ్వాలని కోరాడట. అయితే సీతాన్వేషణ, రావణ సంహారం పూర్తయిన అనంతరం తిరిగి వస్తానని శ్రీరాముడు వాయుదేవుడికి మాట ఇచ్చి అక్కడి నుంచి వెళ్లిపోయాడని కథనం. రావణుడిపై విజయం సాధించిన అనంతరం శ్రీరాముడు తిరుగు ప్రయాణంలో గండి ప్రాంతానికి వచ్చాడని, ఆయనకు స్వాగతం పలికేందుకు వాయుదేవుడు రెండు కొండల మధ్య బంగారు తోరణాన్ని ఏర్పాటు చేశాడని భక్తుల విశ్వాసం. వాయుదేవుడికి ఇచ్చిన మాట ప్రకారం శ్రీరాముడు గండిలో కొంతసేపు విశ్రాంతి తీసుకున్నాడని, అక్కడి ప్రకృతి సౌందర్యానికి ముగ్ధుడై సీతాన్వేషణలో తనకు సహకరించిన ఆంజనేయుడి రూపాన్ని అక్కడి కొండశిలపై తన బాణపు కొనతో చిత్రించాడని స్థలపురాణం చెబుతోంది. ఆ చిత్రం పూర్తవుతున్న సమయంలో లక్ష్మణుడు వచ్చి సమయం మించిపోతోందని శ్రీరాముడికి గుర్తు చేశాడట. దీంతో శ్రీరాముడు తొందరగా బయలుదేరాడని, ఆంజనేయుడి చిత్రంలోని కుడిచేతి చిటికెన వేలు పూర్తిగా చిత్రించలేకపోయాడని స్థానిక గాథ. అదే చిత్రరూపం నేడు శ్రీ వీరాంజనేయస్వామి రూపంగా భక్తులచే పూజలందుకుంటోందని విశ్వాసం.

## విగ్రహానికి సంబంధించిన మరో ఆసక్తికరమైన గాథ

కాలక్రమంలో ధనంతాచార్యుడు అనే భక్తుడు గండి క్షేత్రంలో చిన్న ఆలయాన్ని నిర్మించి స్వామివారికి పూజలు ప్రారంభించాడని స్థలపురాణం చెబుతోంది. తరువాత వ్యాసరాయలు అనే శిల్పాచార్యుడు ఆ చిత్రరూపాన్ని విగ్రహంగా మలచాలని ప్రయత్నించాడట. విగ్రహాన్ని చెక్కుతున్న సమయంలో స్వామివారి కుడిచేతి చిటికెన వేలు వద్ద నుంచి రక్తం వచ్చినట్లు గుర్తించాడని, దీంతో తాను చేస్తున్న పనిని నిలిపివేశాడని భక్తుల నమ్మకం. అందువల్లే గండి వీరాంజనేయస్వామి విగ్రహంలో ఆ ప్రత్యేకత కనిపిస్తుందని స్థానికులు చెబుతారు.

## గండిలో నిద్ర చేస్తే స్వామి అనుగ్రహం

గండి క్షేత్రంలో రాత్రి నిద్ర చేస్తే శ్రీ వీరాంజనేయస్వామి అనుగ్రహం లభిస్తుందని భక్తుల విశ్వాసం. అనారోగ్యాలు, కష్టాలు తొలగిపోతాయని నమ్ముతూ కొంతమంది భక్తులు ప్రత్యేకంగా ఇక్కడ బస చేస్తుంటారు. ఈ సంప్రదాయం తరతరాలుగా కొనసాగుతూ వస్తోందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా మొక్కులు చెల్లించుకునే భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి స్వామివారిని దర్శించుకుని, పాపాఘ్ని నదిలో స్నానాలు చేసి, ఆలయంలో పూజలు నిర్వహించడం ఆనవాయితీగా ఉంది.

## చుట్టుపక్కల అనేక ఆలయాలు

గండి క్షేత్రంలో వీరాంజనేయస్వామి ఆలయంతో పాటు అనేక ఉపాలయాలు ఉన్నాయి. కొండపై శివాలయం, గంగమ్మ ఆలయం, కనిదేవుని ఆలయం తదితర ఆలయాలు భక్తులను ఆకర్షిస్తున్నాయి. పాపాఘ్ని నది, ఎత్తైన కొండలు, ఆలయాలు కలిసిన ఈ ప్రాంతం ఆధ్యాత్మికంగానే కాకుండా ప్రకృతి పరంగానూ ఎంతో అందంగా ఉంటుంది.

## 2017లో టీటీడీ ఆధ్వర్యంలో అభివృద్ధి

గండి క్షేత్ర అభివృద్ధిలో తిరుమల తిరుపతి దేవస్థానాల పాత్ర కూడా ఉంది. 2017లో టీటీడీ గండి క్షేత్రాన్ని దత్తత తీసుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు స్థానికంగా నమోదైన వివరాలు చెబుతున్నాయి. ఆలయ ప్రహరీ, గాలిగోపురం, మండపం, అన్నదాన సత్రం, ఇతర భక్తుల సౌకర్యాల కోసం నిర్మాణాలు చేపట్టినట్లు తెలుస్తోంది. దీంతో గండికి వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలు కొంత మెరుగయ్యాయి. అలాగే 2007 సంవత్సరం నుంచి టీడీపీ ఆధీనంలోకి వెళ్ళినంత వరకు దివంగతి మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కూడా ఆలయ అభివృద్ధికి కృషి చేశారు అలాగే 2019 నుంచి 2024 ఎన్నికల వరకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా గండి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేశారు అదేవిధంగా 2024 నుంచి ఇప్పటివరకు కోటి ప్రభుత్వం ఆలయ అభివృద్ధి కోసం అనేకం పనులు చేయడం జరిగింది.





## భక్తుల సమస్యలకు పరిష్కారం అవసరం


భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో గండి క్షేత్రంలో మరిన్ని సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని భక్తులు కోరుతున్నారు. ముఖ్యంగా భక్తులకు సరసమైన ధరల్లో వసతి సౌకర్యాలు కల్పించాలి. సాధారణ భక్తులకు ఉచిత దర్శనం సౌకర్యం మెరుగుపరచాలి. ప్రత్యేక దర్శనాలతో పాటు సాధారణ దర్శనాలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలి. పాఘ్ని నది పరిసరాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలి. ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా నియంత్రించాలి. మహిళలు వస్త్రాలు మార్చుకునేందుకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలి. రాత్రి వేళల్లో రవాణా, భద్రతా సదుపాయాలు మెరుగుపరచాలి. ఆలయ పరిసరాల్లో తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు పెంచాలి. భక్తుల ఆరోపణలు, అభ్యర్థనలపై ఆలయ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## గండికి థామస్ మన్రోకు ఉన్న అనుబంధం

గండి క్షేత్ర చరిత్రలో అత్యంత ఆసక్తికరమైన అంశాల్లో సర్ థామస్ మన్రోకు సంబంధించిన బంగారు తోరణం గాథ ఒకటి.

## అప్పటి కలెక్టర్ థామస్ మన్రోకు గండికి ఉన్న అనుభందం ఆయన గురించి వివరాలు

ఆంధ్రుల పాలనలో మద్రాస్ చేసుకొన్న ముగ్గురితో ఈస్ట్ ఇండియా అధికారులలో థామస్ మన్రో ఒకరు సర్ థామస్ మన్రో 1761లో స్కాట్లాండ్‌లోని గ్లాస్గోలో జన్మించారు. అలెగ్జాండర్ మన్రో ఒక ఫ్యాపారి కారణ్ మరో ఉన్నత విశ్వవిద్యాలయాల్లోఅప్పటి కలెక్టర్ థామిన్ మన్రో ఉన్నత విద్యను అభ్యసించారు. మింద్రిలో ఉద్యోగం రిత్య 7 జనవరి 15న మద్రాస్ ను మార్చారు ఇది సమయంలో హైదరలీ టిప్పు యుద్ధాలలో పాల్గొని ధైర్య సాహసాలు ప్రదర్శించి బ్రిటీష్ పార్లమెంతో సత్కరించబడ్డాడు. మన్ర్చో మొట్టమొదటి కడప జిల్లా కలెక్టర్ 1807 సంవత్సరం వరకు పనివేశాడు. మొట్ట మొదటి సారిగా కాస్త్రీయ పద్ధతిలో కడవ జిల్లాలో భూమిని సర్వే చేయిచ్చిన ఘనత కూడా ఈయనదే అనే చెప్పుకోవచ్చు. భారతీయ హిందూ మతం హిందు చన్రో అభిమానంచేవాడు. కడప జిల్లా పులివెందుల తాలూకా వీరన్నగట్టుపల్లి గుడి క్షేత్రం ఇక్కడ వీరాంజనేయ భక్తాభీష్టకరప్రసాదుడుదని తెలుసుకొని ద్వాపరముగ మన రాములకు స్వాగతం చెప్పడానికి కొండలకు బంగారు తోరణాలు నాయుడు కట్టారని పురాణాలు చెబుతున్నాయి. ఈ జోరణం మహాభక్తులకు కనిపిస్తుందని నమ్మకు థామస్ తోకు 1824లో కనిపించిందని ఆయన తన స్వహస్థాలతో ఇప్పటి గిలిబ్ పుస్తకు ఆయన వ్యక్తిగత డైరీలో వ్రాసజొన్నట్లు ఆధారాలు ఉన్నాయి. ఈ తోరణం కనిపించిన తర్వాత మాసాలలో చనిపోయాడు అదే విదంగా ఆరు మాసాలలో కడప జిల్లాలోని సిద్దవటంకు 5 కిలో మీటర్ల దూరంలో ఉన్న పేరూరు అన్న గ్రామంలో ఓభుశింది కోనలో ఒక ఆశ్వలపైన దేవగాంతులతో ఒక మహాపురుషుడు కనిపించాడని ఆయన దేవుడని మన్రో కనమైన నమ్మకు అడి విధంగా కమలాపురం తాలూకాలోని పెద్ద చెప్పలి వద్ద ఉన్న అగస్తేశ్వర దేవాలయం. చెన్నకేశవ ఆలయంది. మరమ్మత్తులు చేపట్టారు. 18042 పినాకిని వరదలలో అమ్మలుగు తాలూకాలో ఉన్న రాజేశ్వర ఆలయం కూలిపోగా దానిని మన్రో పునర్మించాడు. దీనిని గుర్తింపుగా తిరువుల దేవస్థానంలో మన్రో పెద్ద గంగాళాన్ని



సవచ్చించాడు. దీనినే గంగాళమని పిలుస్తారు. అలాగే కర్నూలు జిల్లాలోని మంండం రాఘవేంద్రస్వామి సందర్శించారు. తర్వాత తన కలలో రాఘవేంద్రస్వామి కనవడి తనపై లక్షింతలు చల్లారుని తన డైకిలో వ్రాసుకున్నారు.

కరక్టర్గా ప్రజాసేవ చేసిన తర్వాత 1807 నుండి 1814 వరకు తన మాతృదేశంలో గడిపాడు. 1816 నుండి 1520 వరకు సైన్యాధ్య పనిచేశారు అక్కడ న్యాయం అందలేదని గవర్నరుకు సిఫారసు చేసి థామస్ మన్రో ఈ శాఖకు ఎంతో వన్నె తెచ్చినట్లుగా చెప్పుకోవచ్చు. 1800 850 18 వరకు మద్రాస్ గవర్నర్ కూడా పనిచేశారు. గవర్నర్గా 7 సంవత్సరాల పదవీ కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి తన పదవికి రాజీనాను. చేశాడు. అనంతరం తన ఇష్టమైన ప్రాంతమైన రాయలసీమలో పర్యటిస్తూ కర్నూలు జిల్లాలోని పార్వతి కొండ (వకొండ) లో కలరా వ్యాధిన పడి 1827 ఆరవ తేదీన ఆయన తుది స్వాస విడిచాడు. ఆయన మరణించిన తర్వాత రాయలసీమ ప్రజలంతా కలిసి తన ఆత్మలందువు పోయానన్న భావనతో అందరూ తరలివచ్చి మన్రోను గుర్తిలో భూస్థాపితం చేశాడ. మరు సంవత్సరం బ్రిటీష్ వారు సమాదిని తెరచి ఆయన మృత దేహాన్ని మద్రాసులో నం చేశారు. అనంతపురం జిల్లా గుత్తి లో ఇప్పటికీ కూడా అప్పటి మన్రో సమాధి ఉంది.

## మన్రో చిత్రపటం ఏర్పాటు చేయాలన్న భక్తుల కోరిక

గండి ఆలయంలో గతంలో థామస్ మన్రో చిత్రపటం ఉండేదని భక్తులు గుర్తుచేసుకుంటున్నారు. ఆయనకు గండితో ఉన్న చారిత్రక అనుబంధాన్ని తెలియజేసే వివరాలు కూడా అక్కడ ఉండేవని చెబుతున్నారు. తరువాత ఆలయంలో వ్యక్తుల చిత్రపటాలు ఉండకూడదనే ఉద్దేశంతో పాత చిత్రాలను తొలగించినట్లు అధికారులు వివరణ ఇచ్చినట్లు సమాచారం. అయితే భక్తుల అభిప్రాయం మరోలా ఉంది. మన్రోను దేవుడిగా చూపించాల్సిన అవసరం లేదు. గండి క్షేత్ర చరిత్రలో ఆయనకు ఉన్న స్థానాన్ని భవిష్యత్ తరాలకు తెలియజేసేలా ఆలయ పరిసరాల్లో ప్రత్యేక చారిత్రక సమాచార ఫలకం లేదా చిన్న ప్రదర్శన ఏర్పాటు చేస్తే బాగుంటుందని వారు కోరుతున్నారు.

## చరిత్ర, పురాణం, ప్రకృతి కలిసిన క్షేత్రం

గండి శ్రీ వీరాంజనేయస్వామి ఆలయం ఒక సాధారణ దేవాలయం కాదు. శ్రీరాముడితో ముడిపడిన స్థలపురాణం, ఆంజనేయస్వామి విశిష్ట విగ్రహం, వాయుదేవుడు నిర్మించాడని నమ్మే బంగారు తోరణం, థామస్ మన్రోకు సంబంధించిన చారిత్రక గాథ, పాపాఘ్ని నది, కొండల మధ్య ప్రకృతి సౌందర్యం ఈ క్షేత్రానికి ప్రత్యేకతను తీసుకొచ్చాయి. పురాణం భక్తికి బలం ఇస్తే, చరిత్ర క్షేత్రానికి గుర్తింపునిస్తుంది. ప్రకృతి గండికి అందాన్ని అందిస్తుంది. ఈ మూడు ప్రత్యేకతలను సమన్వయం చేస్తూ గండి క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తే రాయలసీమలో ప్రముఖ ఆధ్యాత్మిక, చారిత్రక పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది. గండి క్షేత్రం కేవలం భక్తుల సందర్శనా స్థలం మాత్రమే కాదు రాయలసీమ నేల చరిత్రను, పురాణ విశ్వాసాలను, ప్రకృతి వైభవాన్ని ఒకేచోట పరిచయం చేసే అరుదైన పుణ్యభూమి.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174